# 9న సీఎం చేతుల మీదుగా ఉపాధ్యాయ నియామక పత్రాలు

**సీఎస్ శాంతికుమారి వెల్లడి**



**హైదరాబాద్:** ఈనెల 9 తేదీన హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులకు సీఎం ఎ.రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందిస్తున్నట్లు - 2వ పేజీలో


# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

సోమవారం, 7 అక్టోబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


# ఢిల్లీ వెళ్లిన సీఎం.. నేడు వెళ్లనున్న భట్టి..

**మంత్రివర్గ విస్తరణ, కార్పొరేషన్ చైర్మన్ల నియామకంపై చర్చ?**

**హైదరాబాద్:** సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం ఢిల్లీకి వెళ్లారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డీజీపీలతో సోమ వారం జరిగే సమావేశానికి హాజరయ్యేందుకు ఆదివారం సాయంత్రం ఆయన హస్తిన బయలుదేరారు. మరోవైపు ఉప ముఖ్యమంత్రి - మిగతా 2వ పేజీలో

# మూసీ అభివృద్ధి ఆగదు

## 1,635 మందికి ఉద్యోగ నియామక పత్రాల అందజేత

**ఆ నది పేరు పిల్లలకు పెట్టుకునేలా ప్రక్షాళన**
**కాళేశ్వరంపై రూ.లక్ష కోట్లు కుమ్మరించారు**
**మూసీ నిర్వాసితులకు రూ.10 వేల కోట్లు ఇవ్వడానికి సహకరించరా? సీఎం**



**హైదరాబాద్:** ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. మూసీ అభివృద్ధి ఆగదని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మీ చేతుల మీదుగానే మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ జరగబోతోందని యువ ఇంజినీర్లనుద్దేశించి చెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక 90 రోజుల్లోనే.. 31 వేల మందికి ఉద్యోగ నియామకపత్రాలిచ్చామని, తెలంగాణ భవిష్యత్‌లో యువ ఇంజినీర్లదే కీలకమైన బాధ్యత అని అన్నారు. అక్టోబరు 9న 11,063 మందికి ఉపాధ్యాయ నియామకపత్రాలు అందించబోతున్నామని, ఇది తమ చిత్తశుద్ధి అని చెప్పారు. మీ (ఇంజినీర్ల) చేతుల మీదుగా అద్భుతమైన నిర్మాణాలు జరగబోతున్నాయని సీఎం అన్నారు. వివిధశాఖల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, వ్యవసాయాధికారులు, వ్యాయామోపాధ్యాయులు, లైబ్రేరియన్లు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల ఉద్యోగాలకు ఎంపికైన మొత్తం 1,635 మందికి ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు నియామకపత్రాలు అందించారు. ఈ సందర్భంగా కొత్త ఉద్యోగులనుద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. 'కృష్ణా, గోదావరి, గంగ, యమున, సరస్వతి, కావేరి.. ఇలా నదుల పేర్లు తమ పిల్లలకు పెట్టుకునే తల్లిదండ్రులు.. మూసీ పేరు ఎందుకు పెట్టడం లేదు? ఎందుకంటే అది విషతుల్యం, మురికిమయం అయిపోయింది. అందుకే దాని ప్రక్షాళన చేపట్టాం. మూసీ పేరును కూడా పిల్లలకు పెట్టుకునేలా దాన్ని అభివృద్ధి చేసుకుందాం. మూసీ వద్దకు ఇలా వచ్చి అలా వెళ్లడం కాదు. కేటీఆర్, హరీశ్, ఈటల రాజేందర్‌లు వారం రోజుల పాటు మూసీ పరీవాహక నివాసాల్లో ఉండండి. అప్పుడు ప్రజల కష్టాలు, బాధలు తెలుస్తాయి' సీఎం అన్నారు.

> ఇరవయ్యేళ్లుగా పేదోళ్ల మధ్య.. ప్రజా జీవితంలోనే ఉన్నా. ఇల్లు కూలితే ఎంత బాధ ఉంటుందో నాకు తెలియదా? మూసీ పరీవాహక ప్రాంతాల ప్రజలు ఆ దుర్గంధంలోనే బతకాలా? వారికి మంచి భవిష్యత్ ఉండొద్దా? రూ.లక్ష కోట్లు కాళేశ్వరం మీద కుమ్మరించారు కదా.. రూ.10 వేల కోట్లు మూసీ నిర్వాసితులకు ఇవ్వడానికి సహకరించరా? వాళ్లకు మంచి కాలనీ ఏర్పాటు చేసి.. పాఠశాల, జూనియర్, ఇంజినీరింగ్ కాలేజీలు కట్టిద్దాం. ప్రతి దానికీ అడ్డుపడటం కాదు.. నిర్వాసితులను ఎలా ఆదుకుందామో సలహాలివ్వండి విపక్ష నేతలనుద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి

**ఎవరిని ఆదర్శంగా తీసుకోవాలో ఆలోచించండి**

'భాక్రానంగల్, నాగార్జునసాగర్, శ్రీశైలం, శ్రీరాంసాగర్ వంటి ప్రాజెక్టులు ఎన్ని విపత్తులొచ్చినా చెక్కుచెదరలేదు. హైదరాబాద్‌లో హైకోర్టు, అసెంబ్లీ, చార్మినార్.. ఇలా ఎన్నో అద్భుత చారిత్రక కట్టడాలున్నాయి. వందల ఏళ్లయినా ఠీవిగా నిలిచిన అలాంటి కట్టడాలు నిర్మించిన ఇంజినీర్లను ఆదర్శంగా తీసుకుంటారా? పదేళ్లలోనే కుప్పకూలిన కాళేశ్వరం కట్టిన వారిని అనుసరిస్తారా? వందేళ్ల అనుభవం ఒకవైపు.. పదేళ్ల దుర్మార్గం మరోవైపు. ఆలోచించుకోండి. హైదరాబాద్ దాహార్తిని తీర్చి, వరదలను నియంత్రించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య లాంటి ఇంజినీర్లను మీరు ఆదర్శంగా తీసుకోవాలి. గత పదేళ్లలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, రోడ్లు, అమరుల స్తూపం, సచివాలయం.. ఇలా అన్నింట్లోనూ నాణ్యత లోపమే. ఒక చిన్న గుడిసె వేసుకున్నా.. ఒక అంచనాతో ముందుకెళ్తాం. రూ.1.50 లక్షల కోట్లకు పెంచిన కాళేశ్వరం ప్రాజెక్టులో ఇంకా పనులు మిగిలే ఉన్నాయి. మల్లన్నసాగర్ నిర్మించిన చోట భూకంపాలు వచ్చే ప్రమాదం ఉందని సాంకేతిక నిపుణులు ముందే నివేదిక ఇచ్చారు. గత ప్రభుత్వం ఆ ప్రాజెక్టులో ఏ రోజూ 15 టీఎంసీల కంటే ఎక్కువ నీళ్లు నింపలేదు. మీరు (భారాస ప్రభుత్వం) ఎలా కట్టారు? ఎక్కడ కట్టారు? అనే దానిపై విచారణకు సాంకేతిక



# సమీకృత గురుకులాలకు 11న శంకుస్థాపన

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్:** యంగ్ ఇండియా సమీకృత గురుకులాలకు ఈనెల 11న భూమి పూజ చేయనున్నట్లు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాల వారిని, పేదలను ప్రపంచస్థాయి మానవ వనరులతో పోటీపడేలా తీర్చిదిద్దేందుకు వీలుగా వీటికి రూపకల్పన చేశామన్నారు. రాష్ట్రంలో కుల, మతాలకు అతీతంగా విద్యార్థులందరూ ఒకేచోట విద్యను అభ్యసించాలన్నది లక్ష్యమన్నారు. సమీకృత గురుకులాలపై ఆదివారమిక్కడ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సంక్షేమశాఖల ముఖ్యకార్యదర్శులు, గురుకుల సొసైటీల కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. నమూనా నిర్మాణాలను మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. "తొలివిడతలో 22 నియోజకవర్గాల పరిధిలో వీటిని చేపడుతున్నాం. ఒక్కోటి 20–25 ఎకరాల్లో ఉంటుంది. వచ్చే ఏడాది దసరా నాటికి నిర్మాణాలను పూర్తిచేస్తాం. ఆర్కిటెక్ సంస్థ గత 25 ఏళ్ల వాతావరణ పరిస్థితుల వివరాలు, ఇతర గణాంకాలను అధ్యయనం చేసి డిజైన్లు రూపొందించింది. అన్ని నియోజకవర్గాల్లో వీటిని నిర్మిస్తాం. అవసరమైతే సంఖ్యను పెంచుతాం. ఇందుకోసం రూ.5,000 కోట్లు ఖర్చు చేస్తాం. ఈ గురుకులాల్లో ఐదు నుంచి 12వ తరగతి వరకు ఆంగ్లమాధ్యమంలో బోధన ఉంటుంది. ప్రవేశాలకు ప్రస్తుతమున్న విధానం కొనసాగుతుంది. దరఖాస్తులో కులం, మతం కాలమ్స్ కొనసాగుతాయి. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల ప్రకారం విద్యార్థుల వినోదం కోసం కాంప్లెక్సులో థియేటర్ నిర్మించి, వారానికి లేదా నెలకో సినిమాను శాటిలైట్ ద్వారా ప్రదర్శిస్తాం" అని భట్టి తెలిపారు.

**అద్దె భవనాల్లో 662 గురుకులాలు...**

ప్రస్తుతం రాష్ట్రంలోని గురుకులాల్లో సరైన వసతుల్లేవని, - మిగతా 2వ పేజీలో



# మూసీ ప్రక్షాళనపై మీ కార్యాచరణ ఏంటి?

**ఎఫ్‌టీఎల్ నిర్ధారించకుండా కూల్చివేతలా..?**
**లక్షల కోట్ల ప్రాజెక్టు కాంట్రాక్టు ఎవరికిచ్చారు**
**అఖిలపక్షం పెడితే చర్చకు సిద్ధం: ఈటల**

**హైదరాబాద్, అక్టోబరు6:** మూసీ ప్రక్షాళన అంశంలో ప్రభుత్వ కార్యాచరణ ఏమిటో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలని బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. రూ.1.50 లక్షల కోట్ల మూసీ ప్రక్షాళన ప్రాజెక్టు కాంట్రాక్ట్ ఎవరికి ఇచ్చారని, ఎఫ్‌టీఎల్ నిర్ధారించకుండా కూల్చివేతలు చేపట్టడం ఏమిటని ప్రశ్నించారు. అసలు మూసీ ప్రక్షాళనకు డీపీఆర్ ఉందా ? అని నిలదీశారు. మూసీ ప్రక్షాళన అంశంపై ముఖ్యమంత్రి అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం ఎక్కడ పెట్టినా చర్చకు సిద్ధమని ఈటల పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి ఆయన ఆదివారం - 2వ పేజీలో



# 'రెవెన్యూ' సేవల్లో తేడా కనపడాలి

- సామాన్యులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలి..
- దేశానికే రోల్‌మోడల్‌గా కొత్త రెవెన్యూ చట్టం తెస్తున్నాం
- డిప్యూటీ కలెక్టర్లతో ముఖాముఖిలో రెవెన్యూ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్:** 'ప్రభుత్వానికి కళ్లు, చెవులు మీరే. మీరు బాగా పనిచేస్తే ప్రజలకు మేలు జరగడమే కాదు.. ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. సామాన్యులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలి. గతానికి, ప్రస్తుతానికి తేడా కనపడాలి'అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రెవెన్యూ ఉద్యోగులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని 272 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లతో మంత్రి పొంగులేటి ఆదివారం హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ముఖా ముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా రాష్ట్ర ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యల నుంచి విముక్తి కలిగించేలా దేశానికే రోల్‌మోడల్‌గా ఉండే కొత్త రెవెన్యూ చట్టాన్ని త్వరలో తీసుకొస్తామని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకొనేలా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తామన్నారు. వ్యవస్థలో ఒకరిద్దరి తప్పుల కారణంగా అందరికీ చెడ్డపేరు వస్తోందని, అలాంటి పరిస్థితులు తలెత్తకుండా జాగ్రత్తగా పనిచేయాలని, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ కలెక్టర్లు వేసే ప్రతి అడుగు రెవెన్యూ వ్యవస్థకు వన్నె తెచ్చేలా ఉండాలన్నారు. రెవెన్యూ సేవల్లో అంతరాయాన్ని నివారించేలా నల్లగొండ జిల్లా తిరుమలగిరి, రంగారెడ్డి జిల్లా యాచారం మండలాల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టామని.. ఈ క్రమంలో ఎదురైన అనుభవాలను పరిగణనలోకి తీసుకొని - మిగతా 2వ పేజీలో



# రుణమాఫీపై దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు

**మోసపూరిత వైఖరిని అంతటా ప్రచారం చేస్తున్నారు**
**రూ.2 లక్షల రుణమాఫీపై సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు లేఖ**
**50 శాతం మంది రైతులకు కూడా మాఫీ కాలేదు**
**30 రకాల షరతులు పెట్టి రైతులను అనర్హులుగా చేశారు**

**హైదరాబాద్:** రుణమాఫీ విషయంలో తెలంగాణ రైతులతోపాటు మొత్తం దేశాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తప్పుదారి పట్టిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.2 లక్షల పంట రుణాలను విజయవంతంగా మాఫీ చేసినట్టు మోసపూరిత వైఖరిని దేశవ్యాప్తంగా ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి - మిగతా 2వ పేజీలో

# ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడిగా మధుసూదన్‌రెడ్డి



**హైదరాబాద్:** ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం (జీజేఎల్ఏ) రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ పి.మధుసూదన్‌రెడ్డి(సరూర్‌నగర్ కళాశాల) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో జీజేఎల్ఏ తెలంగాణ రాష్ట్ర మూడో కౌన్సిల్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బలరామ్ జాదవ్(నిర్మల్), సహాధ్యక్షుడిగా ఇ.శ్రీనివాసరెడ్డి(కమలాపూర్), కోశాధికారిగా ఎ.శివప్రసాద్(బాలానగర్) తదితర హోదాల్లో మొత్తం 18 మందిని ఎన్నుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న 10.23 విద్యా విధానాన్ని - మిగతా 2వ పేజీలో

# కాజీపేటలో రైల్వే కోచ్‌లూ తయారీ

**రైల్వే ప్రాజెక్టులకు కేంద్రం అధిక ప్రాధాన్యం**
**రూ.2,220 కోట్లతో 40 రైల్వే స్టేషన్ల అభివృద్ధి**
**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్, రెజిమెంటల్‌బజార్:** తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం భారీ ఎత్తున జాతీయ రహదారులు మంజూరు చేసి నిర్మించిందని.. ఇక రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులను పెద్దఎత్తున అభివృద్ధి చేస్తుందని కేంద బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కాజీపేటలో వర్క్‌షాప్‌ను పీరియాడిక్ ఓవర్ హాలింగ్ (పీఓహెచ్) ప్రాజెక్టుగానే అనుకున్నప్పటికీ ప్రధాని మోదీ చొరవతో అది అప్‌గ్రేడ్ అయిందని వెల్లడించారు. ఇక్కడ రూ.521 కోట్ల వ్యయంతో చేపట్టిన ప్రాజెక్టులో గూడ్సు వ్యాగన్ల ఓవర్ హాలింగ్‌తో పాటుగా.. రైలు కోచ్‌లు, ఇంజిన్లు, వ్యాగన్లూ తయారవుతాయని తెలిపారు. తద్వారా మూడు వేల మందికి ప్రత్యక్షంగా..మరెంతో మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు. సికింద్రాబాద్–వాస్కోడగామా మధ్య ప్రవేశపెట్టిన నూతన ఎక్స్‌ప్రెస్ రైలును కేంద్ర మంత్రి ఆదివారం సికింద్రాబాద్ స్టేషన్‌లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకు దసరా కానుకగా కేంద్రం ఈ రైలును ప్రారంభించిందన్నారు. రానున్న రోజుల్లో రైల్వే ప్రాజెక్టుల నిర్మాణానికి మోదీ ప్రభుత్వం మరింత ప్రాధాన్యం ఇస్తుందని స్పష్టంచేశారు. 'సికింద్రాబాద్ నుంచి గోవాకు ఇప్పటివరకు లింక్ రైలు మాత్రమే ఉండేది. ఈ విషయాన్ని రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లగా కొత్త సర్వీసును ప్రకటించారు. ఈ రైలు తెలంగాణ, కర్ణాటక, గోవా రాష్ట్రాల పర్యాటక ప్రగతికి, వాణిజ్య, సాంస్కృతిక సంబంధాల బలోపేతానికి దోహదపడుతుంద'ని వివరించారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను త్వరలో ప్రారంభిస్తామన్నారు. 'రూ.715 కోట్ల వ్యయంతో చేపడుతున్న సికింద్రాబాద్ స్టేషన్ పునరభివృద్ధి పనులు 2025 చివరినాటికి పూర్తవుతాయి. రూ.425 కోట్లతో కాచిగూడ, రూ.429 కోట్లతో నాంపల్లి స్టేషన్లను ఆధునీకరిస్తున్నాం. తెలంగాణలో 40కి పైగా రైల్వే స్టేషన్లను రూ.2,220 కోట్ల వ్యయంతో, ఆధునిక వసతులతో తీర్చిదిద్దుతున్నాం. వంద శాతం విద్యుద్దీకరణ పూర్తవడంతో పాటు వేగంగా డబ్లింగ్, ట్రిబ్లింగ్‌తో తెలంగాణ రైల్వే - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం, 7 అక్టోబర్, 2024

# ఎంత ఎదిగినా మూలాలు మర్చిపోవద్దు: పర్యాటక మంత్రి జూపల్లి



**హైదరాబాద్:** ఎంత ఎదిగినా మన మూలాలు, సంస్కృతీ సంప్రదాయాలను మరవొద్దనీ.. విశిష్ట సంస్కృతే మన ప్రత్యేక గుర్తింపు అని పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. దుబాయ్‌లో శనివారం జరిగిన బతుకమ్మ వేడుకల్లో మంత్రి జూపల్లి పాల్గొన్నారు. ఈ వేడుకలు తెలంగాణ సంస్కృతికి అద్దం పడతాయని, ఆ పండగ మహిళ శక్తిని చాటుతుందని పేర్కొన్నారు. రెండ్రోజుల దుబాయ్ పర్యటనలో భాగంగా.. పర్యాటక అభివృద్ధి, ప్రమోషన్‌పై ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జూపల్లితో పాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, దుబాయ్ పర్యాటక శాఖ అధికారి జాసిం మొహమద్ అల్ అవాదీ పాల్గొన్నారు. దుబాయ్ పురోగతి, ఆర్థికాభివృద్ధిలో పర్యాటక కేంద్రాల పాత్ర, అక్కడ అనుసరిస్తున్న విధానాలపై ఈ సందర్భంగా మంత్రి అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ పర్యాటక ప్రమోషన్, అభివృద్ధి, పెట్టుబడుల కోసం మంత్రి జూపల్లి ఆదివారం అమెరికాకు చేరుకున్నారు. ఆయనకు అక్కడి ఎన్నారైలు స్వాగతం పలికారు. ఈ నెల 8 నుంచి 10 వరకు లాస్ వెగాస్‌లో జరగనున్న గ్లోబల్ సమావేశాల్లో మంత్రి పాల్గొంటారు.

# కాగితాలకే పరిమితమైన బీసీ కులగణన: జాజుల

## రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నేటి నుంచి 'కౌంట్‌డౌన్'



**బషీర్‌బాగ్:** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపు బీసీ కులగణన జరిపి..అందుకనుగుణంగా 42 శాతం రిజర్వేషన్లు పెంచుతామని ప్రకటించిన 'కామారెడ్డి డిక్లరేషన్' కాగితాలకే పరిమితమైందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. కులగణనపై జీవో 20 జారీ చేసి రూ.150 కోట్లు బడ్జెట్ కేటాయించి ఏడు నెలలు గడిచినా అమలు చేయకపోవడమే అందుకు నిదర్శనమన్నారు. బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంఘాల నేతలు బి.బాలరాజ్‌గౌడ్, అయిలి వెంకన్నగౌడ్, కె.గణేశ్‌చారి, జాజుల లింగంగౌడ్, భాస్కర్ మేరు తదితరులతో కలిసి ఆయన మాట్లాడారు. బీసీ కమిషన్ ఏర్పాటు చేసి నెల రోజులు గడిచినా ఇప్పటి వరకు ప్రక్రియ ప్రారంభించలేదని విమర్శించారు. కులగణన ప్రక్రియను 90 రోజుల్లోపు పూర్తి చేస్తామని న్యాయస్థానానికి స్పష్టం చేసి కూడా నెల రోజులు పూర్తైందన్నారు. సోమవారం నుంచి సామాజిక మాధ్యమాల్లో 'కౌంట్‌డౌన్' పేరిట ప్రతి రోజూ గడువు గుర్తు చేస్తామన్నారు. కులగణనపై రాహుల్‌గాంధీ సానుకూల ప్రకటనలు చేస్తున్నప్పటికీ రాష్ట్రంలో పరిస్థితి విరుద్ధంగా ఉందని అన్నారు.

# 'రెవెన్యూ' సేవల్లో తేడా కనపడాలి

(మొదటి పేజీ తరువాయి)

కొత్త ఆర్‌వోఆర్ చట్టాన్ని రూపొందించే ప్రక్రియ తుదిదశకు చేరుకుందని వివరించారు. కొత్త చట్టం వచ్చేలోగానే ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తామన్నారు.

**3 నెలలకోసారి లీగల్ సమావేశాలు.. :** ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ యంత్రాంగం రాజీపడవద్దని మంత్రి పొంగులేటి సూచించారు. భూముల పరిరక్షణ కోసం మూడు నెలలకోసారి రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో లీగల్ టీంలతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా.. రెవెన్యూ మంత్రిగా ఎవరున్నా భూముల రికార్డులను టాంపరింగ్ చేసేందుకు వీల్లేకుండా రెవెన్యూ రికార్డుల డిజిటైజేషన్ ప్రక్రియను యుద్ధప్రాతిపదికన చేపడతామని తెలిపారు. రెవెన్యూ కార్యాలయాలకు సొంత భవనాలు లేకపోయినా పట్టించుకోని గత ప్రభుత్వం.. అప్పు చేసి మరీ ఉన్న సచివాలయాన్ని కూలగొట్టి కొత్తది కట్టిందని విమర్శించారు. కొన్ని జిల్లాల్లో కలెక్టరేట్‌లు ఉన్నా కొత్తవి నిర్మించిందని.. తానైతే అలాంటి పనులు చేయబోనని పొంగులేటి స్పష్టం చేశారు.

**అందరికీ శిక్షణ తప్పనిసరి..**

రెవెన్యూ శాఖలో ఉద్యోగంలో చేరిన వారితోపాటు సర్వీసులో ఉన్న వారికి కూడా శిక్షణ తప్పనిసరి చేస్తామని.. ఇందుకోసం రెవెన్యూ అకాడమీని ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. రెవెన్యూ ఉద్యోగుల జాబ్ చార్ట్ నిర్ధారణకు కమిటీని ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల్లోని ఉత్తమ విధానాలను అధ్యయనం చార్ట్ రూపొందిస్తామన్నారు.

**ఆర్థికేతర అంశాలకు తక్షణమే పరిష్కారం:** రెవెన్యూ ఉద్యోగుల సమస్యల్లో ఆర్థికేతర అంశాలను తక్షణమే పరిష్కరిస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. 33 జిల్లాల్లో సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులను ఏర్పాటు చేస్తామని, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల కేడర్ స్ట్రెంగ్త్ పెంచుతామని, 17 మంది రెవెన్యూ అధికారులకు ఐఏఎస్ హోదా కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల సమయంలో బదిలీ అయిన తహసీల్దార్లను పూర్వ జిల్లాలకు పంపడంపై దసరాలోపే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, తెలంగాణ స్టేట్ సివిల్ సర్వీసెస్ డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు కె. చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి భాస్కరరావు, డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు వి. లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ, ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. గౌతమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ వెళ్లిన సీఎం.. నేడు వెళ్లనున్న భట్టి..

(మొదటి పేజీ తరువాయి)

మల్లు భట్టి విక్రమార్క కూడా సోమవారం ఢిల్లీ వెళ్లే అవకాశాలున్నాయి. వారిద్దరూ పార్టీ హైకమాండ్ పెద్దలను కలిసే అవకాశముందని, మంత్రివర్గ విస్తరణతోపాటు పలు కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకంపై చర్చించొచ్చని ఉందని గాంధీ భవన్ వర్గాలు తెలిపాయి. అయితే సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సోమవారం హైదరాబాద్‌లోనే ఉంటారని తెలుస్తోంది. అలాగే పీసీసీ చీఫ్ మహే శ్‌కుమార్‌గౌడ్ తిరుపతి వెళ్తున్నారు. ఈ నేప థ్యంలో ఉత్తమ్, మహేశ్‌గౌడ్ లేకుండానే మంత్రివర్గ విస్తరణ, ఇతర అంశాలపై హైకమాండ్‌తో చర్చలు జరుగుతాయా లేదా అన్నదా నిపై స్పష్టత రావాల్సి ఉంది. అవకాశాన్నిబట్టి సీఎం, డిప్యూటీ సీఎం కేంద్ర ప్రభుత్వ పెద్దలను కూడా కలవనున్నారు.

# 27 రోజుల్లో 22 లక్షల మంది రైతులకు రుణమాఫీ

**మూడు దఫాల్లో రూ.17,869.22 కోట్లు ఇచ్చాం**
**రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి చేశాం**
**నిర్ణీత గడువులో మాఫీ చేస్తాం**
**ప్రధాని వ్యాఖ్యలకు సీఎం రేవంత్ స్పందన**
**మాఫీ గణాంకాలను వివరిస్తూ మోదీకి లేఖ..**



**హైదరాబాద్:** రాష్ట్రంలోని రైతాంగానికి రూ. 2లక్షల రుణమాఫీ ప్రక్రియను మాట ఇచ్చిన ప్రకారం పూర్తి చేశామంటూ ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖ లో ఆ వివరాలను ప్రస్తావించారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల సమయంలో రైతులకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇంతవరకు మాఫీ చేయలేదని, ఇలాంటి మోసపూరిత వాగ్దానాలను నమ్మొద్దంటూ వ్యా ఖ్యలు చేసిన నేపథ్యంలో ఈ లేఖను ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ హామీ అంటే బంగారు హామీ అని తెలంగాణ రైతులు నమ్మారని, అలాంటి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రుణమాఫీ చేసి దేశానికి కొత్త పంథా చూపెట్టామని ఎక్స్‌లో పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ అభివృద్ధికి భవిష్యత్‌లో కేంద్రం నుంచి తగిన సహకారం అందించాలని ప్రధాని మోదీని సీఎం రేవంత్ కోరారు.

**లేఖలో ఏం రాశారంటే...!**

ప్రధాని మోదీకి రాసిన లేఖలో మూడు దఫాలు గా రైతు రుణమాఫీని తెలంగాణలో అమలు పరిచిన తీరును సీఎం రేవంత్ వివరించారు. ఈ ఏడాది జూలై 18న రూ.లక్ష లోపు రుణమాఫీకి సంబంధించి 11,34,412 రైతు ఖాతాల్లో రూ. 6,034.97 కోట్లు జమ చేశామని, జూలై 30న రూ.1.50 లక్షలలోపు మాఫీ కోసం 6,40,823 మంది రైతుల ఖాతాల్లో రూ.6,190.01 కోట్లు జమ చేశామని, ఆగస్టు 15వ తేదీన రూ.2లక్షల వరకు మాఫీ కోసం 4,46,832 మంది ఖాతాల్లో రూ. 5,644.24 కోట్లు జమ చేశామని వెల్లడించారు. మొత్తం కేవలం 27 రోజుల వ్యవధిలో రూ.17,869.22 కోట్లు జమ చేసినట్టు తెలిపారు. రూ.2 లక్షల కంటే ఎక్కువ రుణం ఉన్న రైతులు ఆ ఎక్కువ ఉన్న రుణాన్ని బ్యాంకుల్లో కడితే రూ. 2 లక్షలు ప్రభుత్వం చెల్లించేందుకు సిద్ధంగా ఉందని, ఈ ప్రక్రియను కూడా నిర్ణీత గడువులో పూ ర్తి చేస్తామని తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని వివరాలు తెలంగాణ ప్రభుత్వ వెబ్ సైట్‌లో పారదర్శకత కోసం అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. రైతాంగం పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని, అప్పు ల ఊబి నుంచి రైతులను విముక్తి చేయడమే లక్ష్యంగా ఈ ప్రక్రియ పూర్తి చేశామని, తద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని వెల్లడించారు.

# మూసీ అభివృద్ధి ఆగదు

(మొదటి పేజీ తరువాయి)

నిపుణులను నియమిద్దాం. దాని వెనకాల ఉన్న మర్మమేం టో బయటపెడదాం' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

**పదవీ విరమణ వరకూ అదే 'గరం'తో ఉండండి..**

'రాజకీయాలు, ప్రభుత్వోద్యోగాల్లో మూడు దశలుంటాయని ఒక పెద్దాయన చెప్పారు. చేరినప్పుడు గరం (ఆవేశం)గా ఉంటారట.. కొంతకాలానికి నరం (మెత్తగా) అవుతారట. చివరకొచ్చేసరికి బేశరమ్ (సిగ్గు లేకుండా) అవుతారట. ఉద్యోగంలో చేరినప్పుడు ఎంత గరంగా ఉన్నారో.. పదవీ విరమణ చేసేవరకు అలాగే ఉండండి. ఈ నానుడి నాకు, మీకు వర్తించకుండా చూసుకుందాం. కేసీఆర్‌కు కొంతకాలం తెలంగాణ ఉద్యమమనే ముసుగు, రక్షణ కవచం ఉన్నాయి. ఆ గొప్పతనం ఆయనది కాదు.. తెలంగాణ ఉద్యమానిది. ఇవాళ ముసుగు తొలగిపోయింది. ఆయన ముఖం చెల్లక ఎక్కడో ఉన్నారు' అని సీఎం రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మంత్రి సీతక్క మాట్లాడుతూ.. 'మీదైన శైలిలో మనసుపెట్టి, ప్రజల గుండెల్లో గుర్తుండిపోయేలా పనిచేయాలి' అని కొత్త ఉద్యోగులను కోరారు. మరో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. 'మీరు చేపట్టే నిర్మాణాలు నాణ్యంగా ఉండేలా పనిచేయాలి. వందేళ్లయినా చెక్కు చెదరకుండా ఉండేలా నిర్మాణాల్లో భాగస్వాములు కావాలి' అని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి మాట్లాడుతూ.. 'అందరికీ హృదయపూర్వక అభినందనలు. మీరందరూ బాగా పనిచేసి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి' అన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, కె.కేశవరావు, వ్యవసాయ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సమీకృత గురుకులాలకు 11న శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

సంక్షేమశాఖల పరిధిలో 1,023 ఉంటే.. ఇందులో 662 అద్దెభవనాల్లో, సరైన వసతులు లేని పరిస్థితుల్లో కొనసాగుతున్నాయని డిప్యూటీ సీఎం విక్రమార్క తెలిపారు. "గత ప్రభుత్వం భవన నిర్మాణాలకు కేవలం రూ.73కోట్లు మాత్రమే ఖర్చుచేసింది. సరైన వసతులు లేకుండా విద్యార్థులకు మెరుగైన చదువు సాధ్యం కాదని మా ప్రభుత్వం భావించింది. ఈ మేరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అత్యుత్తమ కార్పొరేట్‌స్థాయి వసతులతో సమీకృత గురుకుల భవనాలు నిర్మించాలన్న చారిత్రక నిర్ణయాన్ని తీసుకుంది" అని ఆయన తెలిపారు.

**అప్పులు.. సౌకర్యాలు కల్పించలేదు: కోమటిరెడ్డి**

గత ప్రభుత్వం రూ.7లక్షల కోట్ల అప్పులు చేసింది కానీ పేదలు చదువుకునే విద్యాలయాలకు మౌలిక సదుపాయా లు కల్పించలేదని మంత్రి కోమటిరెడ్డి ధ్వజమెత్తారు. "సమీకృత గురుకులాల నిర్మాణం.. దసరా సందర్భంగా ప్రజలకు ప్రభుత్వమిస్తున్న కానుక. దీన్ని ప్రజలు, ప్రతిపక్షాలు స్వాగతించాలి. ఎల్‌బీనగర్‌లోని ఒక గురుకులంలో 20 గదుల్లో 700 మంది విద్యార్థులున్నాం ని అక్కడి సిబ్బంది తెలిపారు. సోమవారం ఆ పాఠశాలను సందర్శిస్తా. అవసరమైతే మరో భవనం తీసుకుని విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పిస్తాం. మూసీ మురికికూపం నుంచి కోటిమందిని బయటపడేయాలని ప్రభుత్వం భావిస్తే, ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి" అని విమర్శించారు.

**పదేళ్లుగా విద్యావ్యవస్థను పట్టించుకోలేదు: పొన్నం**

సమీకృత గురుకులాల నిర్మాణం విప్లవాత్మకమైన నిర్ణయమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. "అమ్మ ఆదర్శ పాఠశాలల పేరిట 22వేల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కోసం రూ.1,100 కోట్లు ఖర్చుచేశాం. పదేళ్లుగా విద్యావ్యవస్థను పట్టించుకోలేదు. మా ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ వేసి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసింది. గురుకులాల్లో పోస్టింగులు ఇచ్చింది. గత ప్రభు త్వం నాలుగేళ్లుగా అద్దె భవనాలకు అద్దెలు చెల్లించలేదు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వివరాలు తెప్పించుకుని అద్దె సమస్యలు పరిష్కరించి, ఆయా భవనాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకున్నాం" అని మంత్రి పొన్నం తెలిపారు. ఈ ప్రభుత్వం తీసుకునే చర్యలతో గురుకుల విద్యావ్యవస్థ మరింత ఉన్నతస్థాయికి వెళ్లనుందని సీఎస్ శాంతికుమారి అన్నారు. సమీకృత గురుకుల నమూనా చూస్తుంటే అమెరికాలో ఎంబీఏ చదువుకున్న రోజులు గుర్తుకు వస్తున్నాయన్నారు.

# రుణమాఫీపై దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

వైఖరిని ఎండగడుతూ హరీశ్‌రావు ఆదివారం బహిరంగలేఖ రాశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టించే విధానాలను అనుసరిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వైఖరిని దేశ ప్రజల దృష్టికి తెచ్చేందుకు లేఖ రాస్తున్నట్టు పేర్కొన్నారు. 'రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 2023 డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. హామీని నిలబెట్టుకోని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సమయంలో రుణమాఫీ గడువును ఈ ఏడాది ఆగస్టు 15 వరకు పెంచింది. కానీ రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిగా జరిగిందని సీఎం రేవంత్ చేసిన ప్రకటన పూర్తి అబద్ధమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. రూ.లక్ష లోపు రుణం 2.99 లక్షల మందికి, రూ.లక్షన్నర లోపు 1.30లక్షల మందికి, రూ.2లక్షల వరకు 65,231 మందికి మాత్రమే మాఫీ అయ్యింది. ఎస్‌బీఐ సమాచారం ప్రకారం 50 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ జరగలేదు. ఇతర బ్యాంకుల్లోనూ ఇదే పరిస్థితి. రూ.2 లక్షలకు పైగా రుణం ఉంటే రైతులు పైబడిన మొత్తాన్ని చెల్లిస్తే రూ.2 లక్షలు ప్రభుత్వం మాఫీ చేస్తుందని హామీ ఇచ్చింది. రైతులు ఈ మొత్తాన్ని చెల్లించినా రుణమాఫీ జరగలేదని ఎస్‌బీఐ స్పష్టం చేసింది. మరోవైపు చాలా మంది రైతులు సీఎం మాటను నమ్మి పంట రుణమాఫీకి అర్హత కోసం ప్రైవేట్ రుణాలు అధిక వడ్డీకి తీసుకున్నారు. అయితే రుణమాఫీకి ప్రభుత్వం 31 రకాల షరతులు పెట్టి రైతులను అనర్హులుగా చేశారు. బీఆర్ఎస్ పాలనలో రైతుబంధు ద్వారా రూ.72వేల కోట్లు ఇచ్చాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి దసరా ఇది. ఈ ఖరీఫ్ పంటకు సంబంధించిన పంట పెట్టుబడి సాయం ఇప్పటికీ ఇవ్వలేదు'అని హరీశ్‌రావు తన లేఖలో పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం కింద ఎస్‌బీఐ ఇచ్చిన వివరాలు, రూ.2 లక్షలకు మించిన రుణాన్ని చెల్లించిన రైతుల బ్యాంకు రశీదులను లేఖకు జత చేశారు. దసరాకు గ్రామాలకు వస్తున్న కుటుంబసభ్యులు, స్నేహితులతో అలయ్ బలయ్ తీసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాల గురించి చర్చించాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు హరీశ్‌రావు ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలును పక్కన పెట్టడంతోపాటు వృద్ధులకు ఆసరా పెన్షన్ కూడా పెంచలేదన్నారు. రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాల అమలు నిలిచిపోయిందని, ధాన్యం బోనస్ బోగస్‌గా మారిందని చెప్పారు. ఏటా రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, నిరుద్యోగ భృతికి అతీగతీ లేదన్నారు.

# 9న సీఎం చేతుల మీదుగా ఉపాధ్యాయ నియామక పత్రాలు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. 9వ తేదీన సాయంత్రం 4 గంటలకు జరిగే ఈ కార్యక్రమ ఏర్పాట్లపై సంబంధిత కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో ఆదివారం సీఎస్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, దాదాపు పదివేలకు పైగా ఉపాధ్యాయ అభ్యర్థులకు ఈ నియామక పత్రాలను జారీచేస్తున్నట్టు తెలిపారు. ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థుల కు సంబంధించి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను సంబంధిత జిల్లా కలెక్టర్లు పూర్తి చేశారని, సోమవారం సాయంత్రంలోగా తుది జాబితాను పాఠశాల విద్యా కమిషనర్ సంబంధిత జిల్లా కలెక్టర్లకు అందజేస్తారని తెలిపారు.

# లడ్డూ వివాదానికి సిట్ ముగింపునివ్వాలి: రఘునందన్‌రావు



**తిరుమల, అక్టోబరు 6:** శ్రీవారి ప్రసాదం విషయంలో జరుగుతున్న గందరగోళానికి సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన సిట్ బృందం ముగింపునివ్వాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు కోరారు. ఆదివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. వేంకటేశ్వరస్వామి ప్రసాదం విషయంలో వచ్చిన గందరగోళానికి సుప్రీం కోర్టు తొందరగానే తెరదించిందన్నారు. దీనిపై ఏర్పాటు చేసిన సిట్.. విచారణను వేగవంతంగా చేయాలన్నారు.

# కాజీపేటలో రైల్వే కోచ్‌లూ తయారీ

(మొదటి పేజీ తరువాయి)

నెట్‌వర్క్‌లో వేగంగా పురోగమిస్తోంద'ని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

**జహీరాబాద్‌కు రైల్వే నెట్‌వర్క్ పెంచుతాం**

దేశంలో దిల్లీ తర్వాత అత్యధికంగా ఐదు వందేభారత్ రైళ్లు సికింద్రాబాద్ నుంచే వెళుతుండడం తెలంగాణకు కేంద్రం ఇస్తున్న ప్రాధాన్యానికి నిదర్శనమని కిషన్‌రెడ్డి వివరించారు. 'జహీరాబాద్‌లో రూ.2,361 కోట్లతో కేంద్రం ఆమోదం తెలిపిన ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలో 1.74 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి..ఈ ప్రాంతానికి రైల్వే నెట్‌వర్క్ పెంచుతాం. హైదరాబాద్-నాగ్‌పుర్ మధ్య..రూ.6,661 కోట్లతో జాతీయ రహదారుల అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభవుతాయ'ని వివరించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్, ద.మ.రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్, సికింద్రాబాద్ డీఆర్ఎం భరతేష్ కుమార్‌జైన్, భాజపా నేతలు శ్యాంసుందర్‌గౌడ్, దీపిక పాల్గొన్నారు.

# మూసీ ప్రక్షాళనపై మీ కార్యాచరణ ఏంటి?

(మొదటి పేజీ తరువాయి)

ఓ బహిరంగ లేఖ రాశారు. ప్రభుత్వ చర్యలతో ఇళ్లు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏం చేశారని, రూ.కోట్ల విలువైన ఇంటిని కూలగొట్టి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వడం ఏంటని ఆ లేఖలో ప్రశ్నించారు. సబర్మతి నది ప్రక్షాళనకు రూ.2 వేల కోట్లు, నమోగంగ ప్రాజెక్ట్‌కి 12 ఏళ్లలో రూ.22వేల కోట్లు ఖర్చుపెడితే మూసీ ప్రక్షాళనకు లక్షా 50 వేల కోట్లు ఎందుకు ఖర్చు అవుతున్నాయి ? అని ఈటల అడిగారు. పట్టా భూముల్లో ఇల్లు కట్టుకున్నవారికి ప్రత్యామ్నాయం ఏం చూపిస్తారో ప్రకటించాలని డిమాండ్ చేశారు. కూల్చివేతల కంటే ముందు హైదరాబాద్‌లో ఉన్న చెరువులను శుభ్రం చేయాలని సూచించారు. 40 ఏళ్ల క్రితం ప్రభుత్వ ఇచ్చిన పట్టా భూముల్లో, ప్రభుత్వం అనుమతించిన లేఅవుట్లల్లో ఇల్లు కట్టుకున్న నిరుపేదలను కూల్చివేతలతో భయపెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నానని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇస్తోన్న నోటీసులు ప్రజల కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని వాపోయారు. ముఖ్యమంత్రికి అపరిమిత అధికారాలు లేవనే విషయాన్ని గుర్తుంచుకోవాలని, చట్టం, రాజ్యాంగం ప్రకారం వ్యవహరించాలని హితవు పలికారు. ఫణిగిరి కాలనీ, మారుతీ నగర్, చైతన్యపురి, ప్రజయ్ ఇంజనీరింగ్ సిండికేట్ లాంటి ప్రాంత వాసులతో తాను స్వయంగా మాట్లాడానని ఈటల తెలిపారు. ఇల్లు కోల్పోయిన వారి ఆవేదనను చెబుతున్న నేతలను ముఖ్యమంత్రి కాలకేయులతో పోల్చడం ఏంటని మండిపడ్డారు.

# ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడిగా మధుసూదన్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అమలు చేస్తున్న ఉచిత విద్యకు ఏటా రూ.5 కోట్ల నిధులివ్వాలని, కొత్త కళాశాలల్లో అధ్యాపకులను నియమించాలని, ఇంటర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని తీర్మానించారు. ఈ సమావేశానికి హాజరైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి మాట్లాడుతూ.. పదేళ్ల కాలంలో రాష్ట్రంలో విద్యారంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు.





# ఘనంగా మున్నూరు కాపు మహిళ సంఘం బతుకమ్మ వేడుకలు







రవీంద్ర భారతి (వాయిస్ టుడే న్యూస్): తెలంగాణ మున్నూరు కాపు మహిళా సంఘం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం రవీంద్ర భారతిలో బంగారు బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. తెలంగాణ మున్నూరు కాపు సంఘం మహిళా అధ్యక్షురాలు బండి పద్మ నేతృత్వంలో రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు. మున్నూరు కాపు మహిళా శక్తిని చాటేందుకు ఈ బతుకమ్మ వేడుకలు దోహదము అవుతాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంఘం బలోపేతానికి తమ కృషి చేస్తామని, మున్నూరు కాపు మహిళలను సంఘటిత పరిచి, పట్టణ, నగర కమిటీలను వేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు సంఘం అపెక్స్ కమిటీ కన్వీనర్ పుటం పురుషోత్తం పటేల్, మంగళారపు లక్ష్మణ్ పటేల్, ఏపీయూడబ్ల్యూజే జనరల్ సెక్రటరీ చందు జనార్ధన్, తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, మున్నూరు కాపు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బాల శ్రీనివాస్, రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి మంగబాబు, పెన్ నెట్వర్క్ డాక్టర్ పి ఎల్ ఎన్ పటేల్ ,తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోర్స్ ఫోరమ్ వ్యవస్థాపకులు డాక్టర్ బండారి రాజ్ కుమార్, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల అధ్యక్షులు పి. అరుణ్ కుమార్ పటేల్, వెంకట్ దాదె పటేల్,మహిళా నాయకురాలు కొత్త కృష్ణవేణి, మన్యం అరుణ, పోకల నిర్మల, సంధ్యారాణి, తులసి, శ్రీదేవి,శ్రీ లక్ష్మీ , పటేల్ యూత్ ఫోర్స్ కన్వీనర్లు అఖిల్, సాయి చరణ్, అభిషేక్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.









తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఆలేరు నియోజకవర్గంలో లబ్ధిదారులకు అందుతున్న పథకాలు,అభివృద్ధి పనులు,నియోజకవర్గనికి నలుమూలల వస్తున్న గోదావరి జలాల అంశాలను చర్చించారు.

– ఉప్పల్
(వాయిస్ టుడే ప్రతినిధి)



## ఘనంగా శ్రీదేవి నవరాత్రులు నిర్వహిస్తున్న మహిళా గంగపుత్ర సంఘం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్

వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 06 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళ గంగపుత్ర (బెస్త) సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. నాలుగో రోజు జరిగిన పూజా కార్యక్రమాలలో హజరైన ముఖ్య ముఖ్యఅతిథిగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్రవంతి కిషోర్ గౌడ్ మాట్లాడుతూ అమ్మవారికి ప్రతిరూపంగా గంగపుత్ర సంఘం మహిళలు దేవీ నవరాత్రు ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని, శ్రీ దుర్గా దేవి ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమములో గంగపుత్ర బెస్త సంఘం గౌరవ అధ్యక్షులు పబ్బు సత్యనారాయణ,ప్రధానకార్యదర్శి మైస బాలకృష్ణమూర్తి,కోశాధికారి మంగిలిపెల్లి బిక్షపతి, ఉపాధ్యక్షులు వెంపటి వీరయ్య,నంగునూరి నాగరాజు,సభ్యులు లేల్లల మురళి, ఎలుగు సురేష్, పూస వెంకటకృష్ణ, వంగాల శంకర్,మాధరబోయిన శ్రీను, పబ్బు మహేష్, వెంపటి శ్రీను, అంబటి కృష్ణ, చెర్క ఆంజనేయులు,మైస సోమయ్య,మహిళ గంగపుత్ర సంఘం అధ్యక్షురాలు పూస వీణ, ప్రధానకార్యదర్శి పూస జ్యోతి, కోశాధికారి వంగాల హేమలత, సభ్యురాండ్లు లేల్లల సునీత, పబ్బు సరిత, దీటి రాని, ఎలుగు గాయత్రీ, మైస జ్యోతి,పబ్బు చెంద్రకళ,మైస అండాలు, ఎస్. పార్వతి, అంబటి పుష్ప, ఎలుగు రాణి, టీ ప్రమీల, చెర్క అరుణ పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు శుభాకాంక్షలు





దోమలగూడ, (వాయిస్ టుడే): బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర హైదరాబాద్ దోమలగూడలోని అరవింద్ నగర్‌లో ఆదివారం అక్షర స్టడీ స్పేస్‌ను ప్రారంభించారు. ఈ స్టడీ స్పేస్ పోటీ పరీక్షలకు హాజరయ్యే యువత కోసం ఏసీతో పాటు అనువైన కుర్చీలు, టేబుల్స్ తో సౌకర్యవంతంగా ఏర్పాటైంది. ఎంపీ రవిచంద్ర చిరకాల అభిమాని, మున్నూరుకాపు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి అనిల్ పటేల్ దీన్ని నెలకొల్పారు. యువత పోటీ పరీక్షలకు ప్రశాంత వాతావరణంలో సంసిద్ధులయ్యేందుకు గాను అనిల్ ఇంతకు ముందు 2 స్టడీ హాల్స్ నెలకొల్పారు. ఎంపీ రవిచంద్ర తన సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్ తో కలిసి దీన్ని ప్రారంభించేందుకు విచ్చేసిన సందర్భంగా మున్నూరుకాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ తన అనుచరులతో కలిసి టపాకాయలు కాల్చుతూ, వేద పండితుల మంత్రోచ్చరణాల మధ్య ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి తన గోత్ర నామంతో పూజ చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎంపీ రవిచంద్ర, సుధీర్ కుమార్ లను సంజీవ్, అనిల్,యాద క్రాంతి,సీహెచ్. మహేందర్, మామిడి బాలకృష్ణ, సంజీవ్, అశోక్ రెడ్డి,శ్రీను, రమేష్, శ్రీకాంత్ రెడ్డి, నవీన్,చందు, కిశోర్, హుస్సేన్ తదితరులు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర అనిల్, సంజీవ్,క్రాంతిలతో పాటు వారందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



## అన్నపూర్ణాదేవి కరుణాకటాక్షాలు ప్రజలఅందరిపై ఉండాలి

### ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 06 మేడిపల్లి : దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 25వ డివిజన్ లోని శ్రీ సాయి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ యందు ప్రతిష్ఠించిన దుర్గాదేవి అమ్మవారు మూడవ రోజు అన్నపూర్ణ దేవి అలంకరణ అమ్మవారి పూజలో అనురాధ హరిందర్ యాదవ్ కుటుంబ సభ్యులు పాల్గొని పూజలు నిర్వహించారు. అమ్మవారి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి,శ్రీ సాయి నగర్ కాలనీ అసోసియేషన్ ఉత్సవ కమిటీ సభ్యులకు 40 కుర్చీలు,రెండు టెబుల్స్ అందించారు. పూజ తదనంతరం అన్న వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ పూజ కార్యక్రమంలో,25వ డివిజన్ కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, పెద్దలు,అందరూ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## కట్ట మైసమ్మ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న పిర్జాదిగూడ మేయర్, డిప్యూటీ మేయర్

వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 06 మేడిపల్లి : కట్ట మైసమ్మ దేవస్థానం శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 7వ డివిజన్ కార్పోరేటర్ మాడుగుల చంద్రకళ చంద్రారెడ్డి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ హాజరై అమ్మవారికి పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం కట్ట మైసమ్మ దేవస్థానం కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,కార్పొరేటర్ పిట్టల మల్లేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాడుగుల చంద్రరెడ్డి,బొడిగే కృష్ణ,తుముకుంట్ల శ్రీధర్ రెడ్డి,అలువాల దేవేందర్ గౌడ్ యాసారం మహేష్,బండి శ్రీరాములు గౌడ్,వంగూరి పరామేష్,జలంధర్ రెడ్డి, సోమయ్య,దేవాలయం నిర్వాహకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## మేడిపల్లి బాపూజీ నగర్ నుతన అధ్యక్షుడిగా బాల్ద వెంకటేష్

వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 06 మేడిపల్లి : మేడిపల్లి బాపూజీ నగర నూతన అధ్యక్షుడిగా బాల్ద వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో రెండవ డివిజన్ పరిధిలోని బాపూజీ నగర అసోసియేషన్ కార్యాలయంలో నూతన కార్యవర్గం ఎన్నిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడు బాల్ద వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బిక్నుడు రాజయ్య, కోశాధికారి కన్న ఉప్పలయ్య, ఉపాధ్యక్షుడు బండారు కిష్టయ్య, సంయుక్త కార్యదర్శులు బండారు యాదమ్మ, శ్యామల రఘు, ముఖ్య సలహాదారులు శ్యామల సాయిలు,బాసవేసి వెంకటయ్య,కడెం యాదగిరి, జూపల్లి యాదగిరి,బండారు యాదగిరి,కార్యవర్గ సభ్యులు నిమ్మల మల్లేష్,ఎం శ్రీనివాస్,

మాలే విష్ణుమూర్తి,నరేంద్ర వర్మ,మేకల అనిత,బిబ్బల రామచందర్,గునుపూరి రమేష్,మంగలపల్లి క్రిష్ణ, బండారు సుమిత,శ్యామల సోమమ్మ,బండారు యాదమ్మ,శ్యామల లలిత ఎన్నికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బాల్ద వెంకటేష్ మాట్లాడుతూ నాపైన నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కాలనీ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బాపూజీ నగర అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. కాలనీ ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,ప్రధానంగా రోడ్లు,భూగర్భ డ్రైనేజీ, తాగునీటి సరఫరా వంటి వసతులు మెరుగుపరచడానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని తెలిపారు. కాలనీ సమస్యలు ఎప్పటికప్పుడు కార్పొరేటర్,అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ పెద్దలు,సభ్యులు పాల్గొన్నారు.



నవదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన దుర్గామాత మండపంలో పూజా కార్యక్రమం నిర్వహించి,అన్నదానం చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు కందికంటి అశోక్ కుమార్ గౌడ్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సల్ల రాజిరెడ్డి,పల్లె రాజ్ కుమార్ గౌడ్, వెంకటయ్య గౌడ్, కల్లూరి వేణు, గోనె జగదీశ్వర్ రెడ్డి, కొమరగోని సురేష్ గౌడ్, రుద్ర గోని రాజ్ కుమార్ గౌడ్, అయ్యప్ప రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

– ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

# సికింద్రాబాద్-వాస్కో-డ-గామా (గోవా) బై వీక్లీ ట్రైన్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి



## రైల్వేలో తెలంగాణ గణనీయమైన అభివృద్ధి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

సికింద్రాబాద్, అక్టోబర్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ నుండి (వాస్కో-డ-గామా) గోవా కు కొత్తగా ప్రవేశపెట్టిన రైలును కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదివారం రోజు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో తెలగాణ రైల్వేలో గణనీయమైన అభివృద్ధి జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తరపున నవరాత్రుల కానుకగా సికింద్రాబాద్ నుంచి గోవా (వాస్కో-డ-గామా) కు వెళ్తున్న ఈ బై-వీక్లీ రైలును ప్రారంభించుకుంటున్నట్లు చెప్పారు. కొత్తగా సికింద్రాబాద్ %-%గోవా (వాస్కో-డ-గామా) మధ్య ప్రవేశపెట్టిన ఈ రైలు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, పర్యాటకులకు ఎంతో సౌకర్యవంతంగా ఉండబోతుందన్నారు. ఇప్పటివరకు సికింద్రాబాద్ నుంచి గోవా వెళ్లేందుకు డైరెక్ట్ ట్రెయిన్ ఉండేది కాదని చెప్పారు. కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఈ రైలు వల్ల ప్రయాణీకులు కేవలం 20 గంటల వ్యవధిలో డైరెక్ట్ గోవాకు వెళ్లే సదుపాయం కలుగుతుందన్నారు. గతంలో సికింద్రాబాద్%-% గోవా (వాస్కో-డ-గామా) మధ్య రైళ్లన్నీ 100 ఆక్యుపెన్సీతో వెళ్లడం, చాలా మంది సీట్లు దొరక్క ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి రావడంతో సమస్యను పరిష్కరించాలని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను అడగటం జరిగిందన్నారు. వారు అంగీకరించి ఈ కొత్త రైలును ప్రకటించడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ వేదిక ద్వారా భారత ప్రధాని మోడీకి, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. దాదాపు 20 గంటలపాటు సాగే ఈ ప్రయాణం.. తెలుగు రాష్ట్రాలతోపాటుగా కర్ణాటక ప్రజలకు కూడా ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఈ రైలు సదుపాయం వల్ల తెలంగాణ , కర్నాటక, గోవా మూడు రాష్ట్రాల పర్యాటక రంగాభివృద్ధికి, వాణిజ్య, సాంస్కృతిక సంబంధాలు మరింత బలోపేతానికి కూడా ఎంతో ఉపయోగపడుతుందని ఆషాభావం వ్యక్తం చేశారు. ఈ బైవీక్లీ రైలు బుధ, శుక్రవారాల్లో సికింద్రాబాద్ నుంచి బయలుదేరుతుంది. వాస్కో-డ-గామా నుంచి గురువారం, శనివారం తిరుగు ప్రయాణం అవుతుందన్నారు. ఇది సికింద్రాబాద్, కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల్, కర్నూల్ సిటీ, డోన్, గుంతకల్, బెళ్లారి, హొస్పేట, కొప్పల్, గడగ్, హుబ్బళ్లి, ధార్వాడ్, లోండా, క్యాసిల్ రాక్, కులెం, సాన్వోర్‌డెమ్, మడగావ్ జంక్షన్లలో ఆగుతూ.. వాస్కోడగామా చేరుకుంటుంది.



## బీసీలు రాజ్యాధికార దిశగా ముందుకు సాగాలి

### మన ఆలోచనలు పేరిట బీసీలకు అవగాహన సదస్సు

ఎల్బీనగర్, వాయిస్ టుడే:- బీసీలు విద్యా, ఆర్థికంగా, రాజకీయంగా సామాజికంగా సాంస్కృతికంగా అభివృద్ధి చెందినప్పుడే బీసీలకు రాజ్యాధికారం సిద్ధిస్తుందని హిందూ బిసి మహాసభ అధ్యక్షులు భత్తుల సిద్దేశ్వర పటేల్ అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం, నాగోల్ డివిజన్ లో ఆదివారం మన ఆలోచన పేరిట బీసీలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ బీసీలను పాలక ప్రభుత్వాలు బానిసలుగా వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల ఓట్లను బీసీలే బీసీలకు వేసుకునేలా వారిలో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. త్యాగాలు బీసీలవి భోగాలు అగ్రకులాలవని పలువురు అభిప్రాయపడ్డారు. బీసీల వాటా బీసీలకు ఇచ్చేవరకు బీసీలు అంతా ఏకతాటిపైకి వచ్చి సమిష్టిగా పోరాటాలు సాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇప్పటికీ బీసీలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో వెనుకబడే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు రాజ్యాధికారం కోసం బీసీలంతా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల బీసీలకు రాజ్యాధికారం సాధించే దిశగా చేపట్టిన దీక్షలో పాల్గొన్న బత్తుల సిద్దేశ్వర పటేల్ ను పలువురు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అవేర్ ఫౌండేషన్ చైర్మన్ కటకం నర్సింగ్ రావు, సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు జామకూర రాజు, రాష్ట్ర ఇంచార్జి కె.వి గౌడ్, జాతీయ అధికార ప్రతినిధి వేముల కొండల గౌడ్, బ్లూ పార్టీ అధ్యక్షులు బొంగు ప్రసాద్ గౌడ్, ఒంటెద్దు నరేందర్, చెన్నోజు శ్రీనివాస్, కోట్ల వాసుదేవ్, అధిక సంఖ్యలో బీసీలు పాల్గొన్నారు.



## చిల్కానగర్ ఉప్పల్ డివిజన్‌లో అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్న ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- దసరా ఉత్సవాలను పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్ శ్రీనగర్ కాలనీ లో కావేరి నగర్ ద్వారకానగర్ లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం లో పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ఆదివారం పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి అమ్మవారికి పూజలు ఘనంగా చేశారు. ఈ కార్యక్రమం లో మండప నిర్వాహకులు ,దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఎన్ ష్యూర్ హెల్తీ స్పైన్‌ను ఆవిష్కరించిన పుల్లెల గోపీచంద్

### భారతదేశపు మొదటి ఇంటిగ్రేటెడ్ ప్రివెంటివ్ స్పైన్, స్పోర్ట్స్ హెల్త్ సెంటర్

భారతదేశపు మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ ప్రివెంటివ్ స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్ సెంటర్ అయిన N-Sure Healthy Spine ( ఎన్ ష్యూర్ హెల్తీ స్పైన్ )అధికారికంగా హైదరాబాద్‌లో ప్రారంభించబడింది. ఈ ఆవిష్కరణ వెన్నెముక ఆరోగ్య సంరక్షణలో ఒక మైలురాయిని సూచిస్తుంది. ప్రఖ్యాత బ్యాడ్మింటన్ ఛాంపియన్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ నేషనల్ కోచ్ పుల్లెల గోపీచంద్ చేతుల మీదుగా జరిగిన ప్రారంభోత్సవంతో భారత్ లో వెన్నెముక సంరక్షణను మార్చే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు వేసింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (IPL) గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు V. చాముండేశ్వరనాథ్, HYSEA జనరల్ సెక్రటరీ.రామకృష్ణ లింగిరెడ్డి, ఫిన్‌లాండ్‌లోని నార్డిక్ హెల్త్‌లో శిక్షణ, విద్యా విభాగాధిపతి. జోహన్నా పెంటి ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



యువ అసోసియేషన్ ఎన్ ఆర్ ఆర్ పురం బోరబండ లో దుర్గామాత పూజలు నాల్గవ రోజు రోజు లలిత దేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ..గత 12 సంవత్సరాల నుండి నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో విగ్రహ దాత విశారద సందీప్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు.

\- జూబ్లీహిల్స్ (వాయిస్ టుడే)



## శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి చిరు కళ్యాణ మహోత్సవ వేడుక

అంబర్ పేట:- అక్టోబర్ 06 (వాయిస్ టూడే): అంబర్పేట్ ప్రేమనగర్ లో శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవం సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి చిరు కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆచార్య ఆత్రేయ, విశ్వ భారతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ వీర అభయ ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణం లో అంబర్ పేట ప్రేమ్ నగర్ భక్తజన బృందం గత 11 సంవత్సరాల నుండి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఆచార్య ఆత్రేయ తెలిపారు. ఈ కార్యక్రమ%శీ% లో ఈస్ట్ జోన్ అడిషనల్ డీ.సి.పి. నర్సయ్య, హైకోర్టు సీనియర్ సివిల్ జడ్జ్ అరుణకుమారి వెంకటేశ్వర కళ్యాణంలో పాల్గొన్నారు. శ్వాస్ ప్రధాన కార్యదర్శి వెంకట కిషోర్, విశ్వ భారతి యూత్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పవన్ కుమార్ ట్రెజరర్ కిరణ్, ప్రెసిడెంట్ శ్రీనివాస్,సుధాకర్, రంజిత్ వినయ్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లంబాడీలకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలి: విజయ్ నాయక్




సికింద్రాబాద్, అక్టోబర్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): లంబాడీలకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని తెలంగాణ డెమోక్రటిక్ స్టూడెంట్ ఫోరం (టిడిఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు విజయ్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 9 నెలలు గడుస్తున్న మంత్రి వర్గంలో లంబాడీలకు స్థానం కల్పించకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో లంబాడీలు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. రాష్ట్ర మొత్తంలో 12% ఉన్న గిరిజనులకు మంత్రి వర్గంలో చోటు లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. క్యాబినెట్ విస్తరణలో తప్పకుండ లంబాడీలకు మంత్రి పదవి ప్రకటించాలన్నారు. లేదంటే లంబాడీలందరిని కలుపుకొని సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తగిన గుణపాఠం నేర్చుకోవాల్సి వస్తుందన్నారు. ఈ సమావేశంలో విద్యార్థి నాయకులు సురేందర్ నాయక్, నరహరి, వెంకన్న, యాకు, రమేష్, తిరుమల్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## పీఎం విశ్వకర్మ పథకంపై అవగాహన కార్యక్రమం



సికింద్రాబాద్, అక్టోబర్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి) ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం గూర్చి తార్నాక డివిజన్లో ఆదివారం రోజు మాజీ కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి హరి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్టేట్ నోడల్ ఆఫీసర్ ఎం శ్రీనివాస్ హాజరై పథకం గురించి అందరికీ వివరించారు. దీనిలో కళాకారులు, హస్త కళాకారులకు ప్రయోజనాలు అందించడం కోసం కొన్ని సాంప్రదాయ కులవృత్తులు చేర్చబడ్డాయి అని చేతులు, పనిముట్లతో పని చేసే చేతి వృత్తిదారులు, హస్త కళాకారులు పీఎం విశ్వకర్మ పథకం కింద నమోదు చేసుకోవడానికి అర్హులన్నారు. రిజిస్ట్రేషన్ తేదీ నాటికి లబ్ధిదారుని కి కనీస వయసు 18 సంవత్సరాలు ఉండాలన్నారు. ఈ కార్యక్రమానికి కంటి విజయ్,రాజనర్సింహ, ప్రశాంత్,యాదగిరి,కిషన్ గౌడ్, నాగరాజుగౌడ్, మల్లికార్జున్, శివ,గణేష్,వీరేష్, ఆలకుంట కుమార్,అబ్రహం పటేల్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రతీ ఒక్కరూ సేవ దృక్పధాన్ని అలవర్చుకోవాలి

### బట్టు మల్లయ్య

### ఘనంగా తపష్ సొసైటి ఫర్ ఏ స్మైల్ రెండవ వార్షికోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, అక్టోబర్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): సమాజంలో ప్రతీ ఒక్కరూ సేవ దృక్పధాన్ని అలవర్చుకోవాలనీ సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బట్టు మల్లయ్య చెప్పారు. ఆదివారం రోజు తపష్ సొసైటి ఫర్ ఏ స్మైల్ రెండవ వార్షికోత్సవ వేడుకలను తార్నాక లోని మర్రి చెన్నారెడ్డి హాల్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బట్టు మల్లయ్య, బొండాడ ఇంజినీరింగ్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రాఘవేంద్రరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ సేవ దృక్పధాన్ని అలవర్చుకోవాలని అన్నారు. మానసిక దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరు ఆదరణ భావాన్ని కలిగి ఉండాలనీ, మానసిక వికలాంగులను సమాజంలో చిన్న చూపు చూడకుండా వాళ్లకు చేయుతనందించాలని కోరారు. ప్రస్తుత సమాజంలో అన్ని రంగాలలో వికలాంగులు సైతం ముందుకు దూసుకెళ్తున్నారని కొనియాడారు. వారికి చేయూతనందిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. మానసిక ఎదుగుదల లేని దివ్యాంగులను అక్కున చేర్చుకుంటున్న తపస్సు సొసైటీ ఫర్ ఏ స్మైల్ సేవలను అభినందించారు. అనంతరం మానసిక దివ్యాంగులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో తపష్ సొసైటి ఫర్ ఏ స్మైల్ ప్రెసిడెంట్ భావన గండ్రేటు, వైస్ ప్రెసిడెంట్ రాము వేమవరపు, డైరెక్టర్ నాగేంద్ర, ట్రెజరర్ అశోక్ కుమార్, ఆయామ్ పాస్ ఎబుల్ ఫౌండేషన్ ఫౌండర్ స్వీటీ బాగ తదితరులు పాల్గొన్నారు.

## బౌద్ధ నగర్‌లో ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

సికింద్రాబాద్, అక్టోబర్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): దేవీనవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బౌద్ధనగర్ లోని సంజయ్ గాంధీ నగర్ లో జై భవాని ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. నెలకొల్పిన దుర్గాభవాని విగ్రహాన్ని నవరాత్రుల్లో భాగంగా నాలుగవ రోజు శ్రీలలితా త్రిపురసుందరీదేవి అలంకారంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కంది శైలజ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.



# గురువన్నపేటలో మైనర్ బాలికను బలత్కారము చేసిన ధుర్మారుగుని కఠినంగా శిక్షించాలి

**కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి**

**కదారి అయిలయ్య కురుమ**



కరీంనగర్ (వాయిస్ టుడే): ఈరోజు కరీంనగర్ జిల్లా కురుమ సంఘం సమావేశం జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి కదారి అయిలయ్య కురుమ ఆధ్వర్యములో కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశంలో కదారి అయిలయ్య కురుమ మాట్లాడుచూ ఇటీవల వారం రోజుల క్రితం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం గురువన్నపేట గ్రామంలో కురుమ గొర్రెల కాపరి కూతురు 11 సంవత్సరాల మైనర్ బాలికపై 20 సంవత్సరాల ధుర్మగుడు అఘాయిత్యం అత్యాచారం చేయడం జరిగినది. ఇట్టి సంఘటనను జిల్లా కురుమ సంఘం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మరి ఈ పాపకు జరిగిన అన్యాయం సోషల్ మీడియాలో రాష్ట్రవ్యాప్తంగా మరియు దేశవ్యాప్తంగా కూడా వైరల్ అయిందన్నారు. కాబట్టి అతి త్వరలోనే ఈ దుర్మార్గునికి కఠిన శిక్ష విధించాలన్నారు. మళ్లీ ఇలాంటి సంఘటన ఏ కులంలో గాని, ఏ మతంలో గాని జరగకూడదని సభ్య సమాజమంతా తీవ్రంగా ఖండించాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా ఖండిస్తున్నయన్నారు. ఇలాంటి సంఘటణ ఇతర దేశాలలో జరిగితే బహిరంగంగానే ఉరి తీయడమా లేక తల నరకడమా, షూట్ చేయడమా లేక రాళ్లతో కొట్టి చంపడమా జరుగుతున్నారు. కానీ మన దేశంలో మరి విచారణ పేరుతో నెలలు , సంవత్సరాలు గడుస్తున్నదన్నారు. అలాకాకుండా అతి త్వరలోనే కఠిన శిక్ష విధిస్తే ఇలాంటి దుర్మార్గులు అలాంటి పని చేయకుండా మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా మన తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కురుమ సంఘం పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. అలాగే మరి స్థానిక గ్రామానికి చెందిన యువకులు కుల మతాలకు అతీతంగా ఏకమై వారి ఇంటిపై దాడికి వెళ్లడం జరిగింది. 13 మందిపై కేసులు పెట్టారని తెలుస్తుంది ఇలాంటి కేసులను రద్దు చేయాలన్నారు. ఇలాంటి నిందితుని త్వరలోనే కఠినంగా శిక్షించినప్పుడే మన సమాజంలోని ఆడపిల్లలకు, స్త్రీలకు రక్షణ ఉంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి ఆలోచన రావాలంటేనే భయపడే విధంగా శిక్ష విధిస్తే ఇలాంటి సంఘటనలు జరగవన్నారు. ఈ సమావేశంలో కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎలుకపెల్లి లచ్చయ్య కురుమ, జిల్లా ఉపాధ్యక్షులు యేగుర్ల అశోక్ కురుమ, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల నరసయ్య కురుమ, పోలె గట్టయ్య కురుమ, ట్రస్ట్ అధ్యక్షులు చిగుర్ల శ్రీనివాస్ కురుమ, పంచాయతీ కమిటీ జిల్లా అధ్యక్షులు కోరే గట్టయ్య కురుమ, విద్యా కమిటీ జిల్లా అధ్యక్షులు పోలె శ్రీనివాస్ కురుమ, జిల్లా కురుమ మహిళా విభాగం అధ్యక్షురాలు కర్రే పావని కురుమ, కురుమ వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు మీస బీరయ్య కురుమ, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు శెవ్వాళ్ల అక్షయ్ కురుమ, ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల బీరయ్య కురుమ, కర్రే రవి కురుమ, గుంట అజయ్ కురుమ తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

తొర్రూరు, అక్టోబర్ 6 వాయిస్ టుడే : రెండు దశాబ్దాల క్రితం ఒకే కళాశాలలో చదివిన విద్యార్థులు ఒక్కచోట చేరి సందడి చేశారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో 2001-04 బ్యాచ్ సమత డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆడిన ఆటలు, పాడిన పాటలు, తరగతి గదిలో చేసిన అల్లరి, ఉపాధ్యాయులతో అనుబంధం, పెంచుకున్న స్నేహ సంబంధాలను నెమరు వేసుకున్నారు. అనంతరం పాఠాలు చెప్పిన గురువులైన బుర్రి వెంకన్న, రామ్మూర్తి గురువులను ఘనంగా సత్కరించారు. ఎన్నేళ్లు గడిచినా స్నేహ పరిమళాలు వాడిపోవని, స్నేహబంధం కలకాలం నిలిచి ఉంటుందని పూర్వ విద్యార్థుల అభిప్రాయపడ్డారు. పూర్వ విద్యార్థులు వివిధ రంగాల్లో స్థిరపడి సమాజ ఉపయోగ కార్యక్రమాలు చేపట్టడం గర్వకారణమని గురువులు పేర్కొన్నారు. ప్రతి ఏడాది పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించి స్నేహ బంధాలను పెంపొందించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మనోజ్ కుమార్, చీకటి వీరన్న, హైమావతి, సరస్వతి, స్వప్న శ్రీ, సరిత, మౌనిక , భవాని, రూపా రెడ్డి, స్రవంతి , మహేష్, శ్రీనివాస్, రజినీకాంత్, అశోక్, వీర్య నాయక్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతితో మమేకం అయ్యే పండుగ బతుకమ్మ: దాస్యం

వాయిస్ టుడే, హనుమకొండ: తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దంపట్టె పండుగ బతుకమ్మ పండుగ అని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బతుకమ్మ పండుగ మన బతుకు చిత్రాన్ని ఆవిష్కరిస్తుందని, ప్రకృతిని ఆరాధించే అతి పెద్ద పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. బతుకమ్మ సంబరాలను ఆదివారం రోజున బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు యువతులు తీరొక్క పూల తో పేర్చిన బతుకమ్మలతో వచ్చి ఆనందంగా బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో దాస్యం వినయ్ భాస్కర్ కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐక్యతతోనే గీత కార్మికుల సమస్యల పరిష్కారం



తొర్రూరు, అక్టోబర్ 6 వాయిస్ టుడే : ఐక్యత తోనే గీత కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్, కౌండిన్య సహకార పరపతి సంఘం గౌరవ అధ్యక్షులు చామకూరి ఐలయ్య గౌడ్ లు అన్నారు. ఆదివారం పట్టణంలోని వికాస్ పాఠశాలలో కౌండిన్య సహకార పరపతి సంఘం 11వ వార్షికోత్సవం ఆ సంఘం అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ కులస్తులు ఐక్యంగా ఉండి పోరాటం చేస్తేనే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. గౌడ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి గీత కార్మికులను ఆదుకోవాలని కోరారు. అనంతరం సంఘంలోని ప్రమోషన్ పొందిన,వివిధ రంగాల్లో ప్రతిభ కనపరిచిన కౌండిన్య సహకార పరపతి సంఘం సభ్యులు, ఉపాధ్యాయులు పెరుమాండ్ల రమేష్ గౌడ్, రాయిపల్లి యాకయ్య గౌడ్ , అడ్వకేట్ బండపల్లి వెంకన్న గౌడ్, 10వ తరగతిలో పదికి పది సాధించిన నాగపురి హింసిక గౌడ్, ఎల్ఐసి లో ఊడుగుల రాజ్ కుమార్ గౌడ్ లు ప్రతిభ పొందారు.దీంతో వారిని పురస్కారాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య సహకార పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి కుంభం మహేష్ కుమార్ గౌడ్, కోశాధికారి పరిధిల వెంకటేశ్వర్లు గౌడ్,కంఠమహేశ్వర పరపతి సంఘం అధ్యక్షులు నిమ్మల శేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు గట్టు కమలాకర్ గౌడ్,కార్యదర్శి పెరుమాళ్ళ రవి గౌడ్. గౌరవ సలహాదారులు. మోడం వెంకన్న. బత్తిని సమ్మయ్య గౌడ్ . కొయ్యడ కుమారస్వామిగౌడ్. చిరగాని రమేష్ గౌడ్. కార్యవర్గ సభ్యులు పెద్దగాని నాగరాజు గౌడ్. ముత్యం వెంకన్న గౌడ్. మరియు కౌండిన్య సహకార పరపతి సంఘం సభ్యులు.తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ వారి పూజలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ అక్టోబర్ 06(వాయిస్ టుడే)కరీంనగర్ రేకుర్తిలో శ్రీ నవదుర్గ సేవ సమితి కాళోజీ నగర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి శరన్నవ రాత్రోత్సవాలలో భాగంగా నాల్గవ రోజు అన్నపూర్ణ దేవి అవతారంలో ఉన్న అమ్మ వారిని ఆదివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..నవదుర్గ సేవా సమితి యూత్ సభ్యులు ఆయనను శాలువతో ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో స్థానిక యువత, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కరీంనగర్ అక్టోబర్ 06(వాయిస్ టుడే)కొత్తపల్లి జడ్పీహెచ్ఎస్‌లో SSC 1996-97 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ కలిసి పాల్గొని వారి వారి పూర్వ జ్ఞాపకాలని స్కూల్లో గడిపిన మధుర క్షణాలని గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకి జీవితంలో ఎలా ముందుకు సాగాలో విద్యార్థులకు తెలియజేశారు. ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు.





## ఆర్మూర్ సిద్ధార్థ డిగ్రీ కాలేజీలో పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమం

**ఓటర్ నమోదు కార్యక్రమానికి హాజరై పట్టభద్రుల ఓటరు అప్లికేషన్లను విడుదల చేసిన బీఆర్ఎస్ నాయకులు, ఓయూ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు డి రాజారామ్ యాదవ్.**

**డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు తమ పేరు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి.**

ఆర్మూర్ (వాయిస్ టుడే): ఆదిలాబాద్ కరీంనగర్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎన్నిక కోసం డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ తమ పేరును నమోదు చేసుకోవాలని టిఆర్ఎస్ నాయకులు, ఓయు జెఎసి వ్యవస్థాపక అధ్యక్షుడు, సిద్ధార్థ డిగ్రీ కాలేజీ చైర్మన్ రాజారాం యాదవ్ విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం ఆర్మూర్ పట్టణంలోని సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమానికి హాజరైన ఆయన.. ఓటర్ నమోదు దరఖాస్తులను విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యావంతులైన పట్టభద్రులు.. ప్రజల కోసం, విద్యార్థి, నిరుద్యోగుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న వ్యక్తులను ఎన్నుకోవాలని సూచించారు. అడ్డదారుల్లో అక్రమ డబ్బు సంపాదించి ఓటర్లను ప్రలోభ పెట్టే వ్యక్తులు ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కావడం సమాజానికి మంచిది కాదని అన్నారు. రేపటి భవిష్యత్తును నిర్మించే పట్టభద్రులు వివేకంతో ఆలోచించి, ఎలాంటి ప్రలోభాలకు తలగకుండా ప్రజల కోసం, విద్యార్థి, నిరుద్యోగుల కోసం పనిచేసే వ్యక్తులను ఎన్నుకొని చట్టసభల్లోకి పంపాలని సూచించారు. నవంబర్ 6వ తేదీ వరకు అర్హులైన గ్రాడ్యుయేట్లు దరఖాస్తు చేసుకోవాలని, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్లు ఫారం-18 లో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఇంతకు ముందు ఓటు హక్కు కలిగి ఉన్నవాళ్లు కూడా తప్పకుండా మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని విజ్ఞప్తి చేశారు. ఈ ఓటర్ నమోదు కార్యక్రమానికి వివిధ ఆర్మూర్ పట్టణంలోని వివిధ కళాశాలల నుంచి డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీ జర్నలిస్టుల పోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ, యాదవ సంఘం జిల్లా నాయకులు జి.లింగం యాదవ్, సివిఆర్ కాలేజ్ రెస్పాండెంట్ గిరిరాజ్ ప్రిన్సిపల్ జాకీర్ హుస్సేన్ సిద్ధార్థ డిగ్రీ కాలేజ్ డైరెక్టర్ నవీన్ యాదవ్, అడ్వకేట్ శ్యామ్ యాదవ్ రాజేందర్ ప్రశాంత్ యాదవ్ పాల్గొన్నారు.



## ఆలేరు నియోజకవర్గంలో నూతనంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయాలి

**ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఆలేరు నియోజకవర్గంలో నూతనంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయాలని,ప్రభుత్వ హాస్టల్స్ లలో మెస్ బిల్లులు పెంచాలని,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మెమోరండం అందజేశారు. ప్రభుత్వ హాస్టల్స్ లో మెస్ బిల్లులను పెంచాలని కోరుతూ అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలో ఎస్సి,ఎస్టీ పేద విద్యార్థులు ఉన్న నేపథ్యంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఆలేరు నియోజకవర్గానికి కూడా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం బట్టివిక్రమార్క కి మంత్రుల తో కలసి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మెమోరండం అందజేశారు.



## లంబాడి లైవ్ ఐక్యవేదిక హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ గా అజ్మీర వెంకటేష్ నాయక్

వరంగల్ జిల్లా హనుమకొండ రెండోవ డివిజన్ గుండ్ల సింగారం బంజారా కాలనీ నివాసి అయిన అజ్మీర వెంకటేష్ నాయక్ లంబాడి లైవ్ ఐక్యవేదిక హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ గా నియమించడం జరిగింది. హనుమకొండ జిల్లాలో ఈరోజు సన్మాన కార్యక్రమం సాలువతో బోకేతో సన్మానించారు. సహకరించిన లంబాడి లైవ్ ఐక్యవేదిక వ్యవస్థాపకులు డాక్టర్ రాజకుమార్ జాదవ్ కి లైవ్ స్టేట్ చీఫ్ కోఆర్డినేటర్ గుగులోత్ రమేష్ నాయక్ కి, వరంగల్ ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ లావుడియా రాజు నాయక్ కి రవీందర్ నాయక్ మోహన్ నాయక్ తిరుపతి నాయక్ స్టేట్ నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలుపుకుంటున్నాను అని అజ్మీర వెంకటేష్ నాయక్ అన్నారు. నాపై నమ్మకం ఉంచి డిస్టిక్ కో ఆర్డినేటర్ గా నియమించడం చాలా సంతోషకరమైన విషయం, మా బంజారా ముద్దుబిడ్డలకు ఎలాంటి సమస్య ఉన్న ముందుండి పరిష్కారం చేస్తానని ఎవరికి ఏ సమస్య వచ్చినా నేను సంఘం తరఫున ముందుండి చూసుకుంటానని అన్నారు. ముఖ్యంగా డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ కి, గుగులోతు రమేష్ నాయక్ కి లావుడియా రాజు నాయక్ కి బానోతు రవీందర్ నాయక్ భూక్య మోహన్ నాయక్ కరంటోత్ తిరుపతి నాయక్ ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు.

# లలితాదేవిగా భక్తులకు దర్శనం

**వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**భక్త జనసందోహంతో కిటకిటలాడుతున్న కరీంనగర్ మహాశక్తి ఆలయం**



కరీంనగర్ అక్టోబర్ 06(వాయిస్ టుడే)శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 4వ రోజైన ఆదివారం లలితాదేవి అవతారంలో మహాదుర్గా దేవి అమ్మవారు భక్తులకు దర్శనిమిచ్చారు. దుర్గాదేవి అమ్మవారిని ప్రత్యేకంగా గాజులతో అలంకరించడంతో భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అట్లాగే సరస్వతి, మహాలక్ష్మీ అమ్మవార్లను ఆలయ నిర్వాహకులు చెరుకు గడలతో అందగా ముస్తాబు చేశారు. ఆదివారం సైతం మహాశక్తి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోపాటు దూర ప్రాంతాల నుండి సైతం భక్తుల తరలివచ్చి మహాశక్తి అమ్మవార్లను దర్శించుకున్నారు. అమ్మవార్ల ఆలయంలో భవానీ మాల వేసుకున్న భక్తులతో సందడిగా మారింది. వేలాది మంది భక్తులు ఉదయం నుండి రాత్రి పొద్దుపోయే వరకు అమ్మవారి ఆలయంలోనే ఉంటూ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



## ఛత్రపతి శివాజి యూత్ జ్యోతినగర్ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం

కరీంనగర్ అక్టోబర్ 06(వాయిస్ టుడే)కరీంనగర్ జ్యోతీనగర్ లో శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.ఛత్రపతి శివాజి యూత్ అధ్యక్షులు గడమల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్ఎల్సి టి.సంతోష్ కుమార్ పాల్గొన్నారు.ఇట్టి కళ్యాణానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ దంపతులు మంకమ్మతోట హనుమను దేవాలయం నుండి ఊరేగింపుగ వచ్చి పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణం లో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాలనీలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి భక్తిని చాటుకుంటూ కళ్యాణం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సముద్రాల బాబ్జి , వాయిల రాజ్ కుమార్ , సాయి , విష్ణు మరియు దుర్గామాత భక్తులు కాలనీవాసులు పాల్గొన్నారు



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కరీంనగర్ అక్టోబర్ 06(వాయిస్ టుడే)కరీంనగర్ రూరల్ మండలం చెర్లభూత్కూర్ గ్రామంలోని కాకతీయ హైస్కూల్ లో 2003-2004 విద్యా సంవత్సరంలో టెన్త్ చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. సుమారు 21 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒక చోట కలుసుకుని నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం వారికి విద్యా బుద్ధులు నేర్పిన గురువులను శాలువాతో సన్మానించారు.

## అరచేతిలో ఆరు అంగుళాల అద్భుత బతుకమ్మను రూపొందించి ఆడపడుచులకు అంకితమిచ్చిన రామకోటి రామరాజు

**1000కీ పైగా బంగారం, వెండి వర్ణం గల పూసలతో బతుకమ్మ**

వాయిస్ టుడే అక్టోబర్ 6 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): సిద్దిపేట జిల్లా గజ్వేల్ బతుకమ్మ పండుగను పురస్కరించుకొని అరచేతిలో ఆరు అంగుళాల బతుకమ్మను బంగారం, వెండి వర్ణం గల పూసలను వెయ్యికి పైగా ఉపయోగించి అత్య అద్భుతంగా తయారుచేసి ఆదివారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి తెలిగింటి ఆడపడుచులకు అంకితమిచ్చారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతి అందించే పండుగ, మన సాంస్కృతీ, సాంప్రదాయాలు తెలిపే గొప్ప పండుగ మన బతుకమ్మ పండుగ అన్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, జీవన విధానానికి ప్రతీకగా నిలిచేదే బతుకమ్మ పండుగన్నారు.







# చెరువు కట్టపై అక్రమంగా చెట్ల తొలగింపు.. కలప తరలింపు

## ఆందోళన వ్యక్తపరుస్తున్న గ్రామస్తులు - చోద్యం చూస్తున్న అధికారులు

వీణవంక అక్టోబర్ 6 (వాయిస్ టుడే): వీణవంక మండలం లోని బేతిగల్ గ్రామంలో ప్రకృతి విధ్వంసం సృష్టించారు. ఒకవైపు ఎంతో ప్రతిష్టాత్మకంగా పర్యావరణ సమతుల్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వనమహోత్సవ కార్యక్రమంలో గ్రామ గ్రామాన నర్సరీ ఏర్పాటు చేసి, బృహత్తరమైన చెట్ల పెంపకాన్ని చేపడుతుంటే, బేతిగల్ గ్రామంలో మాత్రం గ్రామపంచాయతీ అధికారులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ, పై అధికారులకు తెలియకుండా, మూకుమ్మడిగా ఊరు చెరువు కట్ట పైనున్న చెట్లను తొలగించి, సొమ్ము చేసుకుంటున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... శనివారం గుట్టు చప్పుడు కాకుండా చెట్లను తొలగించి, ట్రాక్టర్ సహాయంతో ఒక లోడును తరలించగా, ఆదివారం కూడా ట్రాక్టర్లో అక్రమంగా లోడ్ చేయగా, గ్రామస్తులు విషయాన్నీ , జిల్లా నీటిపారుదల శాఖ డి ఈ ఈ రవీందర్ కి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన అయన ఇరిగేషన్ సంబంధించిన ముగ్గురు లష్కర్ లను పంపించగా అప్పటికే కింద కలపను అన్లోడ్ చేసి పరారయ్యాడు. అయితే కారోబార్ దగ్గర ఉండి కలపను నరికివేయించడంపై సర్వత్ర విమర్శలు నెలకొన్నాయి. ఈ తతంగమంతా స్పెషల్ ఆఫీసర్ తెలువకుండా చేయడంపై స్పెషల్ ఆఫీసర్ కరణ్ కుమార్ సైతం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కలప నరికివేతకు భారీ మొత్తం లో చేతులు మారినట్లుగా ప్రచారం జరుగుతుంది. అయితే మండలంలోని గ్రామాలలో చెరువు కట్టలపై ఉన్న చెట్లను నిబంధనలకు విరుద్ధంగా, ఎవరైనా వ్యక్తులు తొలగించినట్లయితే, వారిపై చట్టరిత్య చర్ల తీసుకోబడతాయని, డి ఈ హెచ్చరించారు. సోమవారం బేతిగల్ లో క్షేత్ర స్థాయి లో విచారణ జరిపూతమని తెలిపారు.



# హైడ్రాతో గ్రామీణ కుంటలు, చెరువులు కాపాడాలి

## గుర్రాల మల్లేశం, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

చిగురుమామిడి (వాయిస్ టుడే): రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న హైడ్రా కార్యక్రమం ప్రజామోదమైనదని, రాష్ట్రములో అన్యాక్రాంతమవుతున్న కుంటలు, చెరువులు, జలాశయాలు కాపాడుకోవడం మానవళి మనుగడకి అవశ్యకమని రాష్ట్ర ముదిరాజు మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం కొనియాడారు. చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లె గ్రామములో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరై పత్రికా సమావేశములో గుర్రాల మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ జాతి వారసత్వంగా వచ్చిన జాతీయ వనరులైన చెరువులు, కుంటలను కాపాడుకోవడం ప్రభుత్వం కర్తవ్యమన్నారు. ప్రకృతిని, పర్యావరణ సమతుల్యాన్ని కాపాడడానికి హైడ్రా చట్టాన్ని తీసుకువచ్చిన కాంగ్రెస్ పార్టీని అభినందిస్తున్నమన్నారు. హైడ్రా చట్ట చర్యలకు అన్ని వర్గాల మద్దతుందన్నారు. హైడ్రా చట్టాన్ని కేవలం గ్రేటర్ హైద్రాబాద్ పరిధిలోనే కాకుండా రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు విస్తరింప జేయాలని, చెరువు కుంటలకు హద్దులు బిగించి అన్యాక్రాంతమైన శిఖం భూములను పరిరక్షించాలన్నారు. గ్రామాలలో జలాశయాలు మత్సకారులకు, రైతులకు వర ప్రదాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం కుల గణన తక్షణమే చేపట్టాలన్నారు. కుల గణన సర్వే సమయంలో ముదిరాజులు, ముత్తరాసులు, తెనుగు కులస్తులు తమ కులాన్ని ముదిరాజు కులంగా పేర్కొనాలని, తమ ప్రవృత్తి ఏదైనా కుల వృత్తి చేపలు పట్టడమని సర్వే అధికారులకు తెలియజేప్పాలన్నారు. ఈ సమావేశములో ముదిరాజ్ మహాసభ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ జడ్పీటిసి గీకురు రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు రాయిశెట్టి చంద్రయ్య, కరీంనగర్ ఇంచార్జ్ పండుగ నాగరాజు, డిసిసి ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, మత్సకారుల సొసైటీ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్, గందె రమేష్, గునుకుల రాజేశ్వర్ రెడ్డి, గుంటుక శంకర్ ముదిరాజ్, గట్టు వెంకట స్వామి, గట్టు ప్రశాంత్, మద్ది పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కాలినడకన గ్రామానికి ఎమ్మెల్యే కూనంనేని

**గంద్రబంధం గిరిజన పల్లె సందర్శన**

**సీనియర్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ**

**గ్రామస్థులతో భేటీ..సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ**



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : రెండు కిలోమీటర్ల మేర కాలినడకన, మరో రెండు కిలోమీటర్లు ట్రాక్టరుపై ప్రయాణించి గంద్రబంధం గ్రామాన్ని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు చేరుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని చింతకుంట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గంద్రబంధం గ్రామం మారుమూల గ్రామానికి చెందిన మాజీ సర్పంచి తాటి రాధమ్మ భర్త సీనియర్ కార్యకర్త తాటి వెంకటేశ్వర్లు ఇటీవలే మృతి చెందారు. అతని సంస్మరణ సభ హాజరైన కూనంనేని కుటుంబ సభ్యులను ఓదార్చరు. అనంతరం గ్రామస్థులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ గంద్రబంధం గ్రామం గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధిలో తిరోగమిస్తోందని, గ్రామస్థుల గోడు పాటించుకోలేదని, గంద్రబంధం అని ఒక గ్రామం ఉందన్న విషయాన్ని విస్మరించి నిర్లక్ష్యం చేశారన్నారు. కిన్నెరసాని రెండు వాగులకు మధ్యలో గ్రామం ఉండటం వలన ప్రతియేటా గ్రామం ముంపుకు గురవుతోందని, ఈ గ్రామాన్ని చింతకుంటకు సమీపంలోపి తరలించేందుకు చర్యలు చేపట్టాడతామన్నారు. ముంపు సమస్యను అక్కడినుంచి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. గ్రామం తరలింపు వరకు ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తానననను. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు, నాయకులు దీటి లక్ష్మీపతి, జలీల్ పాషా, కంటెం సత్యనారాయణ, దేవరగట్ల రాంబాబు, జోగా రాజబాబు, లక్ష్మి నారాయణ, రాంబాబు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పదవతరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





## 32 ఏళ్ళ తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

## వివిధ హోదాల్లో ఉద్యోగం చేస్తున్న ఉద్యోగులకు ఘన సన్మానం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 6: 32 సంవత్సరాల క్రితం ఒక్క చోట చదివి పై చదువుల కోసం విడిపోయి ఎక్కడెక్కడో స్థిరపడ్డారు.32 ఏళ్ళ క్రితం ఎక్కడ విడిపోయరో మల్లి అక్కడే కలవాలని నిర్ణయించుకొని 32 ఏళ్ళ తరువాత కలిసారు . రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రం లోని ప్రభుత్వ పాటశాల లో 1991-92 విద్యా సంవత్సారం లో పదవతరగతి చదివిన పూర్వ విద్యార్థులు 32 ఏళ్ళ తరువాత మల్లి వారికి చదువు నేర్పిన బడిలోనే కలిసి పాత జ్ఞాపకాలను నేమరవేసుకున్నారు .పూర్వ విద్యార్థి అయిన షేక్ గౌస్ అద్వర్యం లో 1992 సంవత్సర పూర్వ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకొని తమకు విద్య నేర్పిన పాఠశాల లో కలుసుకున్నారు. అనంతరం 32 ఏళ్ళ తరువాత కలుసుకోవడం తో ఒకరిని ఒకరు మల్లి పరిచయం చేసుకుంటూ గుర్తు పట్టావ అంటు పలకరించుకుంటూ పాత జ్ఞాపకాలను నేమరవేసుకున్నారు .32 ఏళ్ళ తరువాత ఒక్క చోట కలవడం తో వారి వారి కుటుంబ వివరాలు చెప్పుకొని ఆనందం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా తోటి విద్యార్థులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారిని ఘనంగా సన్మానించారు.అనంతరం కేక్ కట్ చేసారు.పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 1 9 92 లో పదవ తరగతి వరకు విద్యని అబ్యాసించి అందరం విడిపోయి ఎక్కడెక్కడో స్థిరపడి మల్లి ఎక్కడ విడి పోయమో అక్కడే కలవడం ఒక మదురనుబూతిల అనిపించిందని అన్నారు.

# కొవ్వూరు డివిజన్లో త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

## డివిజన్ పరిధిలో 126 ఆర్ ఎస్ కె లలో కొనుగోలు కేంద్రాలు: జెసి ఎస్. చిన్న రాముడు



కొవ్వూరు, అక్టోబర్ 6 (వాయిస్ టుడే ప్రతినిధి) కొవ్వూరు డివిజన్ లో త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో కి తీసుకురానున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాయుడు తెలిపారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవంలో భాగంగా రైతులు, రైస్ మిల్లర్స్ తో కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు పై ఆదివారం సమన్వయ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్. చిన్న రాముడు మాట్లాడుతూ ప్రస్తుత 2024-25 ఖరీఫ్ సీజన్లో వరి దిగుబడి గణనీయంగా వస్తుందనే అంచనాకు వచ్చామన్నారు. అందుకు అనుబంధంగా జిల్లాల్లోని అన్ని మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.రైతులు గత సీజన్లో ఎదుర్కొన్న సమస్యలు క్రమంలో మిల్లర్స్ తో చర్చించి ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేసామన్నారు. రైతులు, మిల్లర్లు యాజమాన్యం, వ్యవసాయ అధికారులు సమన్వయంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. దీనికి వారందరూ సమన్వయంతో సహకరించాలన్నారు.జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో 4 లక్షల మెట్రి క్ టన్నులు ధాన్యం రైతులు పండిస్తున్నారని, వీటిలో సన్నబియ్యం ఎగుమతి చేయ గా 2.5 లక్షలు మెట్రిక్ టన్నులు ఈ ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరణ చేస్తామన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు చేసే సమయంలో ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరం పరిష్కరించుకునేందుకు గాను సమన్వయ శాఖల అధికారులతో, మిల్లర్ల తో ఈసమావేశము ఏర్పాటు చేశామన్నారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి టి. రాధిక మాట్లాడుతూ ఈ సంవత్సరములో ధాన్యం కొనుగోలు మార్పులు చేశామని, రైతులు తమకు నచ్చిన మిల్లుకు తమ ధాన్యాన్ని పంపవచ్చని అన్నారు. ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి ఎమ్ . నాగాంజనేయులు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులుకు అవసరమై న గోను సంచులు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ టి రాధిక, ఇన్చార్జి డిఎస్ఓ ఎం నాగాంజనేయులు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు ఏడి, పి. చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ ఏవోలు,రైతులు, రైస్ మిల్లర్స్, ధాన్యం కొనుగోలుకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

## తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్

వాయిస్ టుడే అక్టోబర్ 6 (సిద్దిపేట జిల్లా ప్రతినిధి) సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో ఆదివారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది.పాములపర్తి గ్రామానికి చెందిన పిట్ల సాయికిరణ్ కు 43500 రూపాయల చెక్కును అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ని కలసిన జెఎస్ ఆర్



వాయిస్ టుడే ప్ర తి ని ధి (హు స్నా బా ద్ /కో హె డ )అక్టోబర్ 06: కరీంనగర్నగరం లోని మహాశక్తి ఆలయంలో శనివారం సాయంత్రం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ నిబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి (JSR) మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా బీజేపీ సభ్యత్వ నమోదు లో తెలంగాణలో జెఎస్ ఆర్ (నాలుగు వేలకు పైగా) పై చిలుకు సభ్యత్వాలతో రెండవ స్థానంలో ఉండటం పట్ల వారికి శు భాకాంక్షలు తెలిపి,శాలువా తో సత్కరించి,హర్షం వ్యక్తం చేశారు,బీజేపీ పార్టీ ని ప్రజల్లోకి తీసుకెళ్ళి సభ్యత్వ నమోదులో మొదటి స్థానంలో సురేందర్ రెడ్డి నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జెఎస్ ఆర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తల సహకారంతో బీజేపీ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలవగలిగానని మొదటి స్థానంలో నిలిపేందుకు మీ యొక్క సహాయ సహకారాలు ఇలాగే కొనసాగిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటు సభ్యత్వ నమోదు కోసం కష్టపడి పనిచేస్తున్న ప్రతి కార్యకర్తను పార్టీ గుండెలో పెట్టుకొని చూసుకొంటుందని బూత్ కు రెండు వందలు సభ్యులు లక్ష్యాన్ని పూర్తిచేయాలని తెలిపారు.

# నేడుహుస్నాబాద్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన



వాయిస్ టుడే ప్రతినిధి (హుస్నాబాద్/కోహెడ )అక్టోబర్ 06:నేడు సాయంత్రం నాలుగు గంటలకు హుస్నాబాద్ లో ఇందిరా శక్తి క్యాంటీన్ ను ప్రారంభిస్తారు. సాయంత్రం ఐదు గంటలకు హుస్నాబాద్ లోని నాగారం రోడ్డు లో శ్రీ ఆదర్శ ఎంటర్ ప్రైజేస్ ఎలక్ట్రికల్ బైక్ షోరూం ప్రారంభిస్తారు. సాయంత్రం ఆరు గంటలకు హుస్నాబాద్ లోని అక్కన్న పేట్ చౌరస్తా లో బహుజన బతుకమ్మ కార్యక్రమం లో విమలక్క తో కలిసి పాల్గొంటారని గౌరవ తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రిహుస్నాబాద్ కార్యాలయంనుండి తెలియజేశారు.

# దివ్యాంగులకు ఎంపిక శిబిరాలు


## జిల్లా కలెక్టరు జితేష్ వి పాటిల్



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబరు 6) జిల్లాలో దివ్యాంగుల సహాయ ఉపకరణముల కొరకు అక్టోబర్ 08 నుండి 11 వరకు అర్టిఫిషియల్ లింబ్ మాన్యుఫ్యాక్షరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి సహాకారంతో ఎంపికా శిబిరములు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ నెల 8 న మండల పరిషత్ కార్యాలయము-గుండాల, 9న మండల పరిషత్ కార్యాలయము- ఆశ్వరావుపేట, 10న మండల పరిషత్ కార్యాలయము-భద్రాచలం, 11న ఐడిఓసి కార్యాలయము-పాల్వంచ నందు బ్యాటరీ ట్రైసైకిల్స్, ట్రైసైకిల్స్, వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు, ఆంధుల చేతికర్రలు మరియు కృత్రిమ అవయవాలు, చంకకర్రలు కొరకు ఎంపిక శిబిరములు నిర్వహించబడును. ఇట్టి సహాయ ఉపకరణములు కొరకు హాజరయ్యే వారు యుడిఐడి కార్డు, సదరమ్ సర్టిఫికెట్, ఆదాయం/ రేషన్ కార్డు, ఆధార్ కార్డు, (2) పాస్ ఫోటోలతో రవాణా సౌకర్యం అనుకూలంగా ఉన్న ఎంపికా శిబిరమునకు హాజరు కాగలరు. ఇట్టి అవకాశమును సద్వినియోగం చేసుకొనవలసినదిగా జిల్లా కలెక్టర్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు. ఇతర వివరములకొరకు 6301981960, 8331006010, 8096697365 నెంబర్లను సంప్రదించగలరు.

# చిన్న వయసులో తండ్రిని ని కోల్పోయిన చిన్నారి

వాయిస్ టుడే అక్టోబర్ 6 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా చేర్యాల్ మండల్ చుంచనకోట గ్రామం చెందిన కొమ్ము కనకయ్య బతుకుదెరువు కోసమని హైదరాబాద్ వెళ్లి అక్కడ కూలి పని చేసుకుంటూ సహజీవనం కొనసాగించు కుంటున్నాడు తన భార్య ఇళ్లల్లో పని చేసుకుంటూ బతుకు కోసాగించుకుంటుంది తను పనిచేసుకొని ఇంటికి తిరిగి వచ్చేటప్పటికి తన భర్త చనిపోయి ఉండడంతో అక్కడ ఉన్న స్థానికులకు తెలపడం జరిగింది. అది చూసిన కూతురు తన తండ్రి చనిపోయాడు అని జీర్ణించుకోలేకపోయింది అక్కడ ఉన్న స్థానికులు చూసి తన గ్రామానికి తీసుకువచ్చి అంత్యక్రియలు చేయడం జరిగింది.





# కోలుకున్న జైనూర్ బాధిత మహిళ

**డిశ్చార్జ్ చేసిన డాక్టర్లు**

**గత నెల రోజులుగా గాంధీ ఆసుపత్రిలో వైద్యం**

**ప్రత్యేక శ్రద్ధ చూపిన మంత్రి సీతక్క**

**నూతన వస్త్రాలు బహుకరించిన సీతక్క**

**డిశ్చార్జ్ సందర్భంగా భావోద్వేగ సన్నివేశం**

**కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబం**

వాయిస్ టుడే ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7: ఆసిఫాబాద్ కొమరంభీం జిల్లా జైనూర్ ఘటనలో తీవ్రంగా గాయపడి గాంధీ ఆసుపత్రిలో గత నెల రోజులుగా చికిత్స అందుకున్న ఆదివాసీ మహిళ ఆదివారం నాడు డిశ్చార్జ్ అయ్యారు. బాధిత మహిళ కోలుకోవడంతో డాక్టర్లు డిశ్చార్జ్ చేశారు. బాధిత మహిళ గాంధీ ఆసుపత్రి లో చేరినప్పటి నుంచి డిస్చార్జ్ అయ్యేంతవరకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ, అదిలాబాద్ ఇన్చార్జి మంత్రి సీతక్క ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడటంతో పాటు, బాధితురాలికి, బాధితురాలి కుటుంబానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించారు. ఎప్పటికప్పుడు గాంధీ ఆసుపత్రిలో బాధితురాలిని కలుస్తూ, పరామర్శిస్తూ ధైర్యం సడలకుండా భరోసా కల్పించారు మంత్రి సీతక్క. నెల రోజుల నుంచి గాంధీ ఆసుపత్రి వైద్యుల సిబ్బంది, బాధితురాలిని కంటికి రెప్పలా చూసుకున్నారు. ప్లాస్టిక్ సర్జరీ లతోపాటు పలు సర్జరీలు చేసి బాధితురాలని కాపాడారు. నెల రోజులపాటు మెరుగైన వైద్యం అందించడంతో బాధిత మహిళ కోలుకున్నారు. ఈ నేపద్యంలో బాధితురాలికి కావాల్సిన అన్ని మందులు ఇచ్చి ఆదివారం నాడు డిస్చార్జ్ చేశారు. డిశ్చార్జ్ సందర్భంగా మంత్రి సీతక్క, ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ లు భాదితురాలి వెంట ఉన్నారు. బాధితురాలికి మంత్రి సీతక్క నూతన వస్త్రాలను బహుకరించారు. వ్యక్తిగతంగా ఆర్థిక సాయం చేశారు. బాధితురాలిని అప్యాయంగా వార్డు నుంచి తోడ్కొని వచ్చి కారులో కూర్చోబెట్టి జైనూర్ కి పంపించారు. ఈ సందర్భంగా బాధితురాలు చాలా ఎమోషనల్ అయ్యారు. మంత్రి సీతక్కకు వీడ్కోలు పలుకుతూ కంటతడి పెట్టారు. బాధితురాలికి ధైర్యం చెప్పి.. ఏలాంటి ఇబ్బందులు వచ్చినా తనను సంప్రదించాలని సూచించారు మంత్రి సీతక్క.

# నాలుగవ రోజు శ్రీ గాయత్రీ దేవి అవతారంలో అమ్మవారి దర్శనం

## పూజలో పాల్గొన్న బెల్దే నరేష్ సౌజన్య దంపతులు



వాయిస్ టుడే అక్టోబర్ 6( సిద్దిపేట్ జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. నాలుగవ రోజు పూజలో బెల్దే నరేష్ సౌజన్య దంపతులు పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ గాయత్రీ దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు.అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.అమ్మవారి టోకెన్ చీర 101 రూపాయలతో టోకెన్ తీసుకుని భక్తులు అమ్మవారి కృపాకటాక్షాన్ని పొందగలరని శరావళి మాత ఉత్సవ సేవ సమితి తెలిపారు.ఈ కార్యక్రమంలో వేద పండితులు దేశాయి కార్తీక్ శర్మ,శరావళి మాత ఉత్సవ సేవ సమితి సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ వారిచే ధర్మారావుపేటలో బతుకమ్మ చీరల పంపిణీ



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 6 2024 (వాయిస్ టుడే) : అధికారం ఉన్నా లేకున్నా పేదలకు ఆపదలో అండగా ఉంటామని, మహిళలు బతుకమ్మ పండుగ సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో ప్రతి ఇంటికి బతుకమ్మ కానుక కింద చీరలను అందిస్తున్నామని రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ కుటుంబీకులు రుక్మిణి, పద్మజ, రోజమ్మ అన్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు స్వగ్రామం కాసిపేట మండలంలోని దర్మరావుపేటలో రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బతుకమ్మ చీరలను అందజేశారు. ధర్మరావుపేట ఎంపిటిసి పరిధిలో కొండపూర్, తటిగూడెం, కోనూరు, లంబాడీ తండా (డి) పంచాయతీ లోని 1200 మంది మహిళలకు బతుకమ్మ చీరలను అందజేశారు. తమ నాన్న నేర్పిన బాటలోనే తాము సేవ చేస్తున్నామని చెప్పారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా తమ కుటుంబం పనిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల కృష్ణ, మాజీ ఎంపిటిసి పార్వతీ మల్లేష్, నాయకులు శేఖర్ రావు, గోపు శ్రీనివాస్, షాకిర్, నెరేళ్ల రవి, చారీ, సది, కొప్పుల శంకర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మీ రక్షణే మా బాధ్యత..

**ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ..**

**ఇళ్లకు తాళాలు వేసి బయట ప్రాంతాలకు వెళ్లే వాళ్ళు తప్పనిసరిగా..**

**ఎల్ హెచ్ ఎం ఎస్ వినియోగించుకోండి..**

**అటువంటి ఇళ్ళపై పోలీసుల నిఘా..**



ఏలూరు, అక్టోబర్ 6 (వాయిస్ టుడే ప్రతినిధి) దసరా, దీపావళి పండుగ సెలవులలో ప్రజలు ఇంటి ని వదలి సొంత ఊర్లకు వెళ్లేవాళ్లు తప్పనిసరిగా దగ్గరలోని పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని అటువంటి ఇళ్లపై పోలీసు లు నిఘా ఉంచుతారని ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ పేర్కొన్నారు. రాత్రి గస్తీ సమయాలలో అటువంటి ఇంటిని పరిశీలనలో ఉంచుతామని ఎస్పీ పేర్కొంటూ ప్రజలు తప్పనిసరిగా లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం ( ఎల్ హెచ్ ఎం ఎస్ ) వినియోగించుకొని తాళం వేసిన ఇళ్లల్లో చోరీలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లేవారు దొంగతనాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. డబ్బులు బంగారం దొంగల బారిన పడకుండా ముందస్తుగా తగిన జాగ్రత్త లు తీసుకోవాలన్నారు.ప్రతి ఒక్కరూ సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి అని ఆ లింకులు ఏలూరు కంట్రోల్ రూమ్ నెంబర్ 8332959175 కు అందించాలి అని ఎస్పీ సూచించారు. నగదు విలువైన ఆభరణాలు ఇంట్లో ఉంచి వెళ్ళకుండా. ఖరీదైన వస్తువులను బ్యాంక్ లాకర్ లో భద్రపరచుకోవాలని ఎస్పీ అన్నారు. ఇంట్లో కుటుంబసభ్యులు బయటకు వెళ్ళిన సమయంలో ఇంట్లో ఉన్న మహిళలు, వృద్దుల వద్దకు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని ఎస్పీ హెచ్చరించారు.గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి అని సూచించారు. పండుగ సందర్భంగా పెద్ద పెద్ద కంపెనీలు మంచి మంచి ఆఫర్లు ఇవ్వనున్న నేపథ్యంలో ఇదే అదునుగా భావించి సైబర్ నేరగాళ్లు డూప్లికేట్ ఐడి క్రియేట్ చేసి ప్రజలను మోసం చేస్తారు. అవసరం లేకుండా వచ్చే మెసేజ్ లలో బ్లూ కలర్ లింకులను ఓపెన్ చేయవద్దు అని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ హెచ్చరించారు. సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 కి కాల్ చేసి పోలీసుల సహకారం పొందాలన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం, 7 అక్టోబరు 2024



## బిజెపి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

**ధర్మ రక్షణ కోసం బిజెపిలో చేరండి**

**మోడీ నాయకత్వాన్ని బలపర్చండడి**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 6 2024 (వాయిస్ టుడే) : ధర్మ రక్షణ కోసం ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీలో సభ్యులుగా చేరాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు. హైందవ సంస్కృతి పరిరక్షణ కోసం బిజెపి కృషి చేస్తున్నదన్నారు. బెల్లంపల్లి మండలంలోని లంబడితండ గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ముందుగా దుర్గామాత ఆలయంలో పూజలు చేసి అనంతరం ఏమాజి మాట్లాడుతూ హిందూ ధర్మ గొప్పతనము గురించి వివరించారు. ప్రతి ఒక్క హిందువు బిజెపి సభ్యులుగా చేరాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కోసం బిజెపి నీ బలపర్చాలని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ బీజేపీలో చేరి వికసిత భారత్ ను సాకారం చేయాలన్నారు. అందరూ 8800002024 నెంబర్ కు మిస్డ్ కాల్ చేసి సభ్యులుగా చేరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, బిజెపి సీనియర్ నాయకులు కేశవరెడ్డి, అజ్మీరా శ్రీనివాస్, దూది ప్రకాష్, శ్రావణ్, రాములు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 6 2024 (వాయిస్ టుడే) : శ్రీ రామ వెల్ఫేర్ సొసైటీ బెల్లంపల్లి వారి ఆధ్వర్యంలో ఆదివారం సింగరేణి కాలరీస్ కంపెనీ ఏరియా హాస్పిటల్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హెచ్డిఎఫ్సి బ్యాంక్ సహకారంతో నిర్వహించామన్నారు. శ్రీ రామ వెల్ఫేర్ సొసైటీ స్థాపించిన కొద్దికాలంలోనే సమాజంలో రక్తం లేదనే కారణంతో ఏ ఒక్కరు మరణించకూడదని సంకల్పంతో రక్తం లేక అసలేమియా వ్యాధిగ్రస్తులు నిరంతరం జీవన్మరణ సమస్యలతో జీవిస్తున్నారు. అలాంటివారు మన జిల్లాలో అత్యధికంగా జీవిస్తునారు వారిని కాపాడాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా నేటి యువత పెడదారిన పట్టకుండా ఆరోగ్యవంతమైన సమాజం కోసం రక్తదానం, నేత్రదానం, అవయవ దానం పైన అవగాహన పెంచుకుని సమాజంలో స్ఫూర్తిదాయకంగా జీవించాలన్నారు. శ్రీ రామ వెల్ఫేర్ సొసైటీ భవిష్యత్తులో అనేక సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం అవుతామని సమాజాభివృద్ధిలో మేము సైతం ముందుంటామని పేర్కొన్నారు. రక్తదాన శిబిరంలో 70 యూనిట్లకు పైగా రక్తదానం చేశారు. రక్త దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. వారికి సర్టిఫికెట్స్ అందజేశారు. రక్తదాన శిబిరానికి సింగరేణి హాస్పిటల్లో మాకు అవకాశం కల్పించినందుకు బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్, సూపర్డెంట్, హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు తుమ్మల సురేష్, ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి రాహుల్, కోశాధికారి బింగి రాజశేఖర్, అట్ట సత్యనారాయణ రెడ్డి, మహమ్మద్ అక్బర్, బింగి సతీష్, చెలిమల్ల మల్లేష్, గుజ్జ కిరణ్, తుమ్మల సాగర్ రెడ్డి, రెడ్ క్రాస్ బాధ్యులు గజల్లి మోహన్, నునేటి సత్యనారాయణ, చంద్రశేఖర్, రెడ్ క్రాస్ సిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.



## యాదాద్రి నృసింహుడు దర్శనానికి పోటెత్తిన భక్తులు

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట:యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దివ్య క్షేత్రం దర్శనం కోసం క్యూ లైన్ లో బారులు తీరిన భక్తులు..ధర్మ దర్శనానికి 3 గంటల సమయం ప్రత్యేక దర్శనం 2గంటల సమయం పడుతుందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఆలయ ఈఓ భాస్కరరావు తెలిపారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట:యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయంలో ఆలేరు ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గం లోని ఎనిమిది మండలాల లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.



# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో వైభవంగా చండీమాత హోమం

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 6 2024 (వాయిస్ టుడే) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఆదివారం విశ్వబ్రాహ్మణ వేద పండితుల ఆధ్వర్యంలో వైభవంగా చండీమాత హోమం నిర్వహించారు. శ్రీ మహాలక్ష్మి, శ్రీ దుర్గా, శ్రీ మహా సరస్వతి మూల మంత్రాలు పారాయణం చేస్తూ వివిధ రకాలహోమ ద్రవ్యాలు, ఆవు నెయ్యి, సమిధలు హోమగుండంలో సమర్పించారు. లోక కల్యాణార్థం ప్రజలు సుభిక్షంగా ఉండాలని శ్రీ చెన్నోజు గణేశాచార్యులు సంకల్పం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగు లత, తిరుపతి(%ూూ×%), దేవరకొండ అనిత రామాచారీ, రంగు అనూరాధ కుమార్, పూసాల సరస్వతి శ్రీనివాస్, సజ్జనపు వందన శ్రీనివాస్, సజ్జనపు సాహితీ కిరణ్, సజ్జనపు రాణి అరుణ్ దంపతులు ఈ యజ్ఞం కార్యక్రమంలో పాల్గొన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం తరపున మను, మయ కార్పెంటర్స్ అసోసియేషన్ వారు అన్న సంతర్పణ, నిధుల సేకరణ, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో ప్రముఖ పాత్ర పోషించిన మను, మయ సంఘం అధ్యక్షులు కొండపల్కల శ్రీనివాస్, అధ్యక్షులు జన్నం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు సీపెల్లి రాజమౌళి, సుద్దాల కృష్ణచారీ, ప్రధాన కార్యదర్శి మియాపురం అంకయ్య, కోశాధికారి అబ్బోజు చిన్న, సహాయ కార్యదర్శి బానాల తిరుపతి, విశ్వబ్రాహ్మణ సంఘం జేఏసీ పెద్దలకు, అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళా మణులకు, స్వర్ణకార, మను మయ సంఘాల సభ్యులకు భక్తులకు దేవాలయ కమిటీ తరపున అధ్యక్షులు పాంచాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, కోశాధికారి దేవరకొండ చిరంజీవి కృతజ్ఞతలు తెలియజేశారు.





## నూతనంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయాలని బట్టి విక్రమార్క కి మెమోరండం అందజేసిన ఎమ్మెల్యే బీర్ల

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: ఆలేరు నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయాలని, మెస్ బిల్లులను పెంచాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.ఆర్టీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కలసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య డిప్యూటి సీఎం బట్టి విక్రమార్క కి ఆదివారం రోజు మెమోరండం అందజేశారు. ప్రభుత్వ హాస్టల్స్ లో మెస్ బిల్లులను పెంచాలని కోరుతూ.అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలో ఎస్సి,ఎస్టీ పేద విద్యార్థులు ఉన్న నేపథ్యంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాటశాలల్లో ఆలేరు నియోజకవర్గానికి కూడా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం బట్టివిక్రమార్క కి మంత్రుల తో కలసి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మెమోరండం అందజేశారు.




## జీకే ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజకీయ అవగాహన సదస్సు

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా అక్టోబర్, 6 జడ్చర్ల:నవాబుపేట్ మండల కేంద్రంలో జీకే ప్లస్ ఆధ్వర్యంలో రాజకీయం పై అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న రేకుల చౌడపూర్ గ్రామం ఊరంచు తాండ మాజీ ఉప సర్పంచ్ శంకర్ నాయక్ , మాట్లాడుతూ ఊరంచు తండాకు చెందిన కేతావత్ సోముల నాయక్, అనే రైతు కొన్ని నెలలుగా అనారోగ్యముతో బాధపడుతూ హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స చేసుకున్నారు. శనివారం ఆయన ఆరోగ్యం క్షీణించి నివాసంలో మరణించడం జరిగింది. అంతేకానీ కాంగ్రెస్ పార్టీ రైతు రుణమాఫీ కాలేదని కాదు అన్నారు, ప్రతిపక్ష రాజకీయ లబ్ధి కోసం టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మీద లేనిపోని నిందలు వేయడం సరికాదని అన్నారు. గ్రామం సందర్శించి తాండ ప్రజలను కుటుంబ సభ్యులను వివరణ జరపవచ్చు అని అన్నారు, కాంగ్రెస్ పార్టీ రైతు రుణమాఫీకి ఆయన మరణానికి ఎలాంటి సంబంధం లేదని ఆయన అన్నారు, కాంగ్రెస్ పార్టీ పై నిందలు వేయడం సరికాదని అన్నారు నిజ నిజాలు తెలుసుకోకుండా తప్పుడు ప్రచారాలు చేయరాదని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నరసింహ చారి,కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు రఘువీర్ శర్మ . మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రచార కార్యదర్శి పుట్టి ఆంజనేయులు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నిరంజన్ . కాకర్జాల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీనివాసులు . యన్మన్ గండ్ల మాజీ వార్డు మెంబర్ కోస్గి శేఖర్ . కర్మకల్ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవముగా అట్ల బతుకమ్మ వేడుకలు



ముదిగొండ మండలం అక్టోబర్ 6 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని బాణాపురం తండాలో బొడ్రాయి ప్రాంగణంలో ఐదవరోజు అట్ల బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవముగా జరుపుకున్నారు . మహిళందరూ భారీగా తరలి రావడం తో ఆ ప్రాంతం ఆహ్లాదకరంగా మారింది. చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా అందరూ కలిసి బతుకమ్మ చుట్టూ ఉయ్యాల పాటలతో, చప్పట్ల ఆటలతో, కోలాటాలతో ఆడుకోవడం జరిగింది . అనంతరం ప్రసాద వితరణ, బతుకమ్మల నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భరత నాట్యంతో అలరించిన చిన్నారి



ముదిగొండ మండలం అక్టోబర్ 6 వాయిస్ టుడే బీ ముదిగొండ మండల పరిధిలోని ఎడవల్లి గ్రామం బొడ్రాయి ఆవరణలో ఉన్న కనక దుర్గమ్మ అమ్మవారి విగ్రహం దగ్గర ఖమ్మం హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్లో 3వ తరగతి చదువుతున్న ఎరకల రితిక అనే చిన్నారి సాంప్రదాయ దుస్తులతో భరత నాట్యంతో అలరించింది. సర్వమతాల్లోని ఐక్యతను తెలియజేసేదే భారతీయ సాంప్రదాయమని నృత్యరూపకం ద్వారా తెలిపిన చిన్నారి రితిక ను గ్రామస్తులు అభినందించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రామక్తిష్ణపూర్ అక్టోబర్ 6(వాయిస్ టుడే) ఒకే పాఠశాలలో ఒకే తరగతి గదిలో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకున్న అద్భుత సన్నివేశం మంచిర్యాల పట్టణంలోని సురభి గ్రాండ్ కమ్యూనిటీ హాల్ లో శనివారం చోటు చేసుకుంది. 2004-05 సంవత్సరంలో నవోదయ మోడల్ హై స్కూల్ ఏ జోన్ రామకృష్ణాపూర్ పట్టణం లో చదువుకున్న 10వ తరగతి పూర్వ విద్యార్థినీ విద్యార్థులు 20 ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకొని నాటి జ్ఞాపకాలను అప్పుడు గడిపిన మధురస్మృతులను గుర్తు చేసుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. సుమారు 70 మంది పూర్వ విద్యార్థులు అందరూ ఒకే చోట చేరడంతో సందడి వాతావరణం నెలకొంది. ఎవరెవరు ఎక్కడెక్కడ ఉన్నారు ఏం చేస్తున్నారు ఉద్యోగాలు వ్యాపారాలు మొదలైన విషయాలపై తమ వివరాలను అనుభవాలను పంచుకున్నారు. తామంతా ఇక్కడికి రావడం అప్పుడు చదువుకున్న స్నేహితులతో కలిసి తమ అనుభవాలను అభిప్రాయాలను వెల్లడించడం ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం ఇలాగే కలుసుకొని ఆనందాన్ని పంచుకోవాలని కష్ట సుఖాలలో ఒకరినొకరు అండగా నిలుస్తూ ముందుకు సాగాలని అనుకున్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పూర్వ విద్యార్థులు రామంచ కిరణ్, అవునూరి తిరుపతి, కంచర్ల సంపత్, ప్రతిభ, వనిత, బతుల వనిత లు మాట్లాడుతూ.. తామంతా ఒకే గొడుగు కింద చదువుకున్న నాతోటి పూర్వ విద్యార్థులకు సమ్మేళనంలో కలుసుకున్నందుకు సంతోషంగా ఉందని పాఠశాలలో చదువుకున్న రోజులలో జ్ఞాపకాలను తెలిసి తెలియని వయసులో చేసే అల్లరి పనులను గుర్తు చేసుకుంటూ ఎన్నటికీ మరిచిపోలేనని అన్నారు. ప్రతి ఒక్కరూ జీవనోపాధి కోసం ఆయా ప్రాంతాలలో జీవితాన్ని కొనసాగిస్తూ మనుషులు దూరమైన మమతలు కలిసి ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రధాన ఉపాధ్యాయులు ఎండి అజాం ఆలీ, ఉపాధ్యాయులు ఉపేందర్, ముద్దసాని తిరుపతి, బిక్షపతి, మల్లేష్, కుమార్, యోహన్, గఫర్, మామిడి తిరుపతి, భానుమతి ఘనంగా శాలువాలతో సన్మానించి వారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులంతా కలిసి సహపంక్తి భోజనం చేసి ఆనందాన్ని పంచుకున్నారు.

# విజయవంతంగా గోపా ప్రమాణస్వీకారోత్సవము






గోపా రాష్ట్ర కమిటీకి ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ సభ గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్, రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయము 10 గంటలకు నెక్లెస్ రోడ్డులోని నీరా కేఫ్ యందు జరుగుతున్న ప్రమాణ స్వీకారోత్సవ సభకు ముఖ్య అతిథులుగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ రవాణా మరియు బీసీ శాఖ మంత్రి మరో ముఖ్యమైన అతిథి బుర్ర వెంకటేశం గౌడ్ ప్రిన్సిపల్ సెక్రటరీ విద్యా మరియు బీసీ సంక్షేమ శాఖల శాఖలు, లతోపాటు రాష్ట్రములోని అన్ని జిల్లాల నుండి వచ్చిన దాదాపు 400 లకు పైగా గోప సభ్యులు ఈ ఉత్సవానికి హాజరైనారు.

పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ గోపాను జిల్లాలలో కూడా బలోపేతం చేసి గౌడ పేద విద్యార్థుల కోసం, గౌడ యువజనుల కోసము, గీత కార్మికుల వారి అభ్యున్నతికి పాటుపడేందుకు కృషి చేయాల్సిందిగా సూచించినారు. అందుకు తగ్గట్టుగా నా సహాయము, సహకారము నేను చేస్తాను అని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున గోపాకు ఎటువంటి సహకారమైనా అందజేస్తామని హామీ ఇచ్చారు. మరొక ముఖ్య అతిథి బుర్ర వెంకటేశం గౌడ్ నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి జి వి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి మొగిలి రఘునాథ్ గౌడ్ లతో పాటు ఉపాధ్యక్షులను, ఆర్గనైజింగ్ సెక్రటరీ లను, జాయింట్ సెక్రటరీలను, కార్య కార్యవర్గ సభ్యులు అందరూ కలిపి 50 మంది లీడర్లతో, అందరితో ఒకేసారి ప్రమాణము చేయించారు. బుర్ర వెంకటేశం మాట్లాడుతూ గోప అనేది రాష్ట్రంలో ఒకే ఒక సంఘముగా 50 సంవత్సరాల క్రితం ఏర్పడిన సంఘం ఇది. ఈ సంఘాన్ని జిల్లా స్థాయిలోనూ, మండల స్థాయిలోనూ, గ్రామస్థాయిలోనూ కమిటీలు ఏర్పడే విధంగా ఈ నూతన కమిటీ ప్రయత్నించి గోపా లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ విధంగా క్రింది స్థాయిలో కమిటీలు స్థాపించి, వారికి ఏ రకమైన అవసరాలతో అభివృద్ధి చెందుతారురో, వాటి కోసము నేను సహాయం, సహకారం అందిస్తానని తెలిపారు.

ఇంకా ఈ సమావేశానికి మాజీ మంత్రి దేవేందర్ గౌడ్ , జి రాజేశం గౌడ్ , డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ , మాజీ శాసనమండలి చైర్మన్ కె స్వామి గౌడ్ , మాజీ పార్లమెంటు సభ్యులు మధు యాస్కి గౌడ్ , బూర నర్సయ్య గౌడ్ , మాజీ ఎమ్మెల్సీలు రాజలింగం గౌడు, గంగాధర్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు కే సత్యనారాయణ గౌడ్, కూన శ్రీశైలం గౌడ్, బిక్షమయ్యగౌడ్, టి నందీశ్వర్ గౌడ్, స్పెషల్ గెస్టుగా నేరెళ్ల శారద గౌడ్ వుమన్ కమిషన్ చైర్పర్సన్, అనిత రాజేంద్ర గౌడ్ టీఎస్పీఎస్సీ మెంబర్, నూతి శ్రీకాంత్ గౌడ్ చైర్మన్ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్, నాయుడు సత్యనారాయణ గౌడ్, చైర్మన్ ఖది విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్, బాలా లక్ష్మీ గౌడ్ బీసీ కమిషన్ మెంబర్, మోతే చక్రవర్తి గౌడ్ గౌడ హాస్టల్ అధ్యక్షులు మరియు వివిధ రకాల గౌడ సంఘాల నాయకులు పాల్గొని ఈ ఉత్సవాన్ని విజయవంతం చేసినారు. మాట్లాడిన అతిధులందరూ గోపానాయకత్వాన్ని బలపరుస్తూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోనూ అన్ని మండలాలలోనూ అన్ని గ్రామాలలోనూ కమిటీలు వేసి అభివృద్ధి పరంగా నడిపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని గోప నూతన కమిటీకి సూచించారు. ఈరోజు గోప రాష్ట్ర కమిటీకి ప్రమాణ స్వీకారం చేసిన ఉపాధ్యక్షులుగా కారింగు బిక్షమయ్య గౌడ్, రాచమల్ల అనిల్ కుమార్ గౌడ్, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, గొట్టిపర్తి భాస్కర్ గౌడ్, కొర్రముల యాదగిరి గౌడ్, డాక్టర్ గోపగాని ఆనంద్ గౌడ్, డాక్టర్ బి శ్రీదేవి గౌడ్, దొర రామనాథ్ గౌడ్, తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్, వల్లపుదాసు వెంకయ్య గౌడ్, డాక్టర్ రంగా విద్యానంద గౌడ్, చికూరి సత్యం గౌడ్, బత్తిని సత్యనారాయణ గౌడ్, చెక్కిళ్ల మధుసూదన్ గౌడ్, చంద్ర ప్రకాష్ గౌడ్, డాక్టర్ ఎం మారయ్య గౌడ్ సంయుక్త కార్యదర్శులుగా డాక్టర్ సుంకరి జనార్దన్ గౌడ్, గుర్రం సురేష్ గౌడ్, రాపర్తి సురేష్ గౌడ్, శ్రీమతి గంగాపురం పద్మా గౌడ్, పులుసు సాయిబాబా గౌడ్, గూడపూరి వేణుబాబు గౌడ్, చల్లపల్లి రాజా నరేందర్ గౌడ్, ముకురాల చంద్రశేఖర్ గౌడ్, కోలా రాజేష్ గౌడ్, కళ్లెపు కిరణ్ కుమార్ గౌడ్, కారుపోతుల పండరి గౌడ్, చనగాని వెంకటేశ్వర్లు గౌడ్, ముంజ వెంకట్రాజ్యం గౌడ్, పబ్బు అయోధ్య గౌడ్, కళ్యాణ చక్రవర్తి గౌడ. సహాయ కార్యదర్శులుగా యల్మకంటి వీరయ్య గౌడ్, చీకటి మొగిలి గౌడ్, బత్తిని వినయ్ కుమార్ గౌడ్, బాలసాని విక్రమ్ గౌడ్, కుర్మిళ చంద్రశేఖర్ గౌడ్, కోలా రమేష్ గౌడ్, బేసగోని సిద్ధార్థ గౌడ్, కాసారపు శాంతి కుమార్ గౌడ్, మధు సైదుల్ గౌడ్, గోపగాని గురువయ్య గౌడ్, పలుస నాగరాజు గౌడ్, మద్దెల సందీప్ గౌడ్. కార్యవర్గ సభ్యులుగా బుయ్య చంద్రశేఖర్ గౌడ్, డాక్టర్ మెడిదే రంజిత్ గౌడ్, రామ్ శ్రీనివాస్ గౌడ్, నాతి రాజేంద్ర గౌడ్, దీప్తి గౌడ్, స్వాతి గౌడ్, ఎల్లంల లక్ష్మణ్ గౌడ్. కారింగు బిక్షమయ్య గౌడ్, గొట్టిపర్తి భాస్కర్ గౌడ్, కారుపోతుల పండరి గౌడ్ పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి రహమాన్ అలీ

మోత్కూరు, తిరుమలగిరి: ఒకేవ్యక్తి అనేక రంగాల్లో ప్రతిభ కనబర్చడం కొందరికే సాధ్యం. ఆ కోవకు చెందిన వారు తిరుమలగిరి మండలకేంద్రానికి చెందిన మహ్మద్ రహమాన్ అలీ. క్రీడోపాధ్యాయుడిగా ఈయన చాలాకాలం మోత్కూరులో పనిచేసి, అక్కడే ఉద్యోగ విరమణ పొందారు. రంగస్థల నటుడిగా, దర్శకుడిగా, ప్రయోక్తగా అనేక నాటకాలు, నాటికలు ప్రదర్శించి మన్ననలు అందుకుంటున్నారు. సంపూర్ణ అక్షరాస్యత ఉద్యమంలో భాగంగా ఉమ్మడి నల్గొండ, వరంగల్ జిల్లాల్లో అనేక ప్రదర్శనలిచ్చి ప్రజలను అక్షరాస్యత వైపు మళ్లించారు. మద్యపాన నిషేధ కమిటీ ఆధ్వర్యంలో నాటకాలు, ఉపన్యాసాలతో జనాల్లో చైతన్యం తీసుకొచ్చారు. స్కౌట్ మాస్టర్‌గా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారు. హైదరాబాద్‌లో జరిగిన ఏషియన్ పసిఫిక్ జాంబూరి, యూనియన్ క్యాంపు, బ్యాడ్జ్ శిక్షణలో పాల్గొని మాజీ ప్రధానమంత్రి మొరార్జిదేశాయ్ నుంచి ప్రశంసాపత్రం అందుకున్నారు. రచయితగా, చిత్రకారుడిగా అనేక సామాజిక అంశాలపై బొమ్మలు గీసి బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందారు.



### నిరక్షరాస్యులను నటులుగా తీర్చిదిద్ది

ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీలో ఆధునిక నటనలో శిక్షణ పొందిన రహమాన్ అలీ చదువురాని స్థానిక గ్రామీణులను నటులుగా తీర్చిదిద్దారు. వారితో కలిసి 'అన్నాచెల్లెలు, కీర్తిశేషులు, విషాదాంతం, పల్లెపడుచు, పూలరంగడు, నీలిదీపాలు' వంటి నాటకాలు, పశ్చాత్తాపం, చీకటి తెరలు, అంతర్వాణి, వెంకన్న కాపురం, ఊబి, కళ్లు, ఛాయ, ఊరుమ్మడి బతుకులు తదితర నాటికలను కడప, హైదరాబాద్ రవీంద్రభారతి, తదితర చోట్ల ప్రదర్శించారు. దొరోరి బంగ్లా, కొడుకు పుట్టిండు నాటికలు దూరదర్శన్‌లో, 'ప్రేమ పక్షులు' నాటకం రేడియోలో ప్రసారమయ్యాయి. రాష్ట్ర, అఖిలభారత స్థాయిలో ప్రదర్శనలు ఇచ్చిన ఆయనకు ఎన్నో పురస్కారాలు లభించాయి. పరుచూరి బ్రదర్స్, సినీ నటుడు డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, దాసరి నారాయణరావు, తదితర సినీ ప్రముఖుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. 'నటన, ఆటల్లో తర్ఫీదు ఇవ్వడం తనకెంతో ఇష్టమని, అందుకే అనేక మందిని ఆయా రంగాల్లో తీర్చిదిద్దాన'ని రహమాన్ అలీ తెలిపారు.

# మాయదారి రోగం.. పేద బతుకు ఆగం

## దంపతులకు మూత్రపిండాల సమస్య
## చదువులు మానేసి కూలీకెళ్తున్న కుమార్తెలు

**(తిరుమలాయపాలెం - వాయిస్ టుడే)**

అప్పటివరకు ఉన్నంతలో హాయిగా సాగిపో తున్న జీవితంలో ఒక్కసారిగా కుదుపు మొదలైంది. అది మొదలు దెబ్బమీద దెబ్బపడుతూ చివరకు ఇంటి పోషణే వారికి భారమైంది. కుటుంబ పెద్ద దిక్కు, అతని భార్య.. ఇద్దరూ అనారోగ్యం బారిన పడటంతో ఇప్పుడు వారి ఇద్దరి ఆడపిల్లలు చదువు మానేసి కూలీపనులకు వెళు_న్నారు.

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం లోని జల్లేపల్లికి చెందిన దార మల్సూరు, రమణ దంపతులకు ఇద్దరు కుమార్తెలు మల్సూరు ఆటో నడుపుతూ, రమణ ఇంట్లోనే టైలరింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవారు. రెండేళ్ల క్రితం మల్సూరు తీవ్ర కడుపు నొప్పితో ఇబ్బంది పడు తుండగా అతణ్ని ఆసుపత్రిలో చేర్పించారు. కిడ్నీ పనిచేయటం లేదని వైద్యులు నిర్ధారించారు. ఈ క్రమంలో ఖమ్మం, వరంగల్, హైదరాబాద్ వంటి నగరాల్లోని పెద్దాసుపత్రులకు వెళ్లారు. దాదాపు రూ.3 లక్షలు ఖర్చు చేసి వైద్యం చేయించినా ఫలితం లేకపోయింది. అతని రెండో కిడ్నీ కూడా పాడైపోవటంతో డయాలసిస్ తప్పనిసరి అయింది. ప్రారంభంలో హైదరాబాద్లో డయాలసిస్ చేయించుకున్న మల్సూరు, ప్రస్తుతం ఖమ్మం ప్రభుత్వాసు పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఖర్చుల కోసం తన ఆటోను కూడా అమ్మేశాడు. భర్త పనిచేసే పరిస్థితి లేకపోవటంతో టైలరింగ్ చేసే రమణపై కుటుంబ భారం పడింది. 'మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు' కొన్ని నెలల క్రితం ఆమె కూడా అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరారు. పరీక్షించిన వైద్యులు తనకూ ఓ కిడ్నీ పాడై పోయిందని, మందులు వాడాలని సూచించారు.


తన ఇద్దరు ఆడ పిల్లలు, భార్యతో మల్సూరు

ప్రైవేటు వైద్యం చేయించుకునే స్థోమత లేక భర్తతో కలిసి ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలోనే చికిత్స పొందు తోంది. వైద్యుల సూచన మేరకు రమణ కుట్టు మిషన్ పని కూడా ఆపేసింది.

### పూట గడిచే దారిలేక..

మల్సూరు దంపతుల పెద్ద కూతురు బీటెక్, చిన్న కూతురు ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న క్రమంలో తల్లిదండ్రులిద్దరూ పనిచేసే పరిస్థితి లేక పోవటంతో ఈ ఏడాది జనవరిలో మధ్యలోనే చదువు మానేశారు. ఇల్లు గడిచేందుకు అక్కాచెల్లెలి ద్దరూ ప్రస్తుతం కూలీ పనులకు వెళ్తున్నారు. మల్సూరు దంపతులకు మందులు, రానుపోను ఖర్చులకు రూ.2,500- 3వేలు ఖర్చవుతున్నాయి. కనీసం పింఛను వచ్చే అవకాశం లేకపోవటంతో ఇబ్బంది పడుతున్నారు. కుటుంబ పోషణ నిమిత్తం తమ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, కుమా ర్తెల చదువులకు సహకారం అందించాలని దంప తులు కోరుతున్నారు.

**దాతలు సంప్రదించాల్సిన ఫోన్ నంబరు:**
**9394450050**



# అంగరంగ వైభవంగా వాసవి మాత తులాభారం

మక్తల్ అక్టోబర్ 6 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ పట్టణంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి మాత శ్రీ కాత్యాయని దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు, ఉదయం గణపతి ప్రార్థన, కలిశపూజ, అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు, అలాగే సాయంత్రం తక్కెడ పళ్లెంలో ఒకవైపు వాసవి మాతను, మరో పళ్లెంలో వచ్చిన భక్తులు నాణెములు, అరటి పళ్ళు, సేప్పల్లు , బెల్లంతో భక్తితో అమ్మవారిని కొలుస్తూ తులాభారం ఘనంగా నిర్వహించారు, ఇట్టి తులాభారంలో దాతలతో పాటు, భక్తులు అత్యంత భక్తితో కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం అయినా అమ్మవారి ఆశీర్వచనాలు అందరి పై ఉండాలని, క్యూ లైన్ పాటిస్తూ అమ్మవారి తులాభారంలో పాల్గొన్నారు,అనంతరం బతకమ్మ, నెమలి వాహనంపై అమ్మవారు కొలువైనారు, ఈ దసరా నవరాత్రి ఉత్సవాలలో చిన్నారులు,పెద్దలు పూజా కార్యక్రమాలలో, ఆట పోటీలలో పాల్గొన్నారు, అనంతరం వచ్చిన భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, చిన్నారులు, పెద్దలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



# కరీంనగర్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా సత్తు మల్లేష్ నియామకం

**చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామానికి చెందిన సత్తు మల్లేష్ ప్రస్తుతం పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వున్నారు**

కరీంనగర్,అక్టోబర్ 06: కరీంనగర్ జిల్లా గ్రంధాలయ సంస్థ నూతన చైర్మన్ గా సత్తు మల్లేష్ నియామకం అయ్యారు. సత్తు మల్లేష్ ప్రస్తుతము పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా వున్నారు. తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీ అత్యంత సన్నిహితునిగా మల్లేష్ వున్నారు. చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామానికి చెందిన సత్తు మల్లేష్ ఉన్నత విద్యా వంతుడు. రాజకీయాలు అంటే ఎంతో ఇష్టం తో రాజకీయాల్లోకి వచ్చాడు. మొదటి నుండి మంత్రి సీతక్క కీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీ సన్నిహితులుగా, ముఖ్య అనుచరులుగా వుంటున్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే సత్తు మల్లేష్ కీ కూడా రాష్ట్ర స్థాయిలో ఏదైనా ఒక నామీనేటెడ్ పదవి వస్తుందని అందరూ భావించారు. అయితే మల్లేష్ సొంత జిల్లా అయిన కరీంనగర్ జిల్లా నుంచి కాంగ్రెస్ పార్టీ లో భవిష్యత్ లో బలమైన నాయకునిగా ఎదిగేందుకు మల్లేష్ కీ స్వయంగా ముఖ్యమంత్రి నే జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పదవి ఇచ్చాడని మల్లేష్ శ్రేయోభిలాషులు అనుకుంటున్నారు. మల్లేష్ నియామకం పట్ల చొప్పదండి మండల నాయకులు, ముఖ్యం గా కొలిమికుంట గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సత్తు మల్లేష్ భవిష్యత్ లో రాష్ట్ర స్థాయిలో ఇంకా ఎన్నో గొప్ప పదవులు అధిష్టించాలని ఆయన శ్రేయోభిలాషులు కోరుకుంటున్నారు.

# మొదలైన దసరా రద్దీ

**చౌటుప్పల్‌కు అప్పుడే దసరా పండుగ కళ వచ్చింది**

చౌటుప్పల్: చౌటుప్పల్‌కు అప్పుడే దసరా పండుగ కళ వచ్చింది. ఆదివారం రోజున స్థానిక వస్త్రాలు, గాజులు, చెప్పులు, అలంకరణ వస్తువులు విక్రయించే దుకాణాలు జనంతో కిక్కిరిశాయి. సంత కూడా ఇదే రోజున నిర్వహిస్తుండడంతో ఎక్కడ చూసినా కొనుగోళ్లు చేస్తున్న జనమే కనిపించారు. పాఠశాలలు, కళాశాలల కు సెలవులు ప్రకటించడంతో హైదరాబాద్‌లో నివాసముండే ఈ ప్రాంతవాసులు కుటుంబాలతో సొంతూళ్లకు కార్లలో ప్రయాణం కావడంతో జాతీయ రహదారిపై రద్దీ ఏర్పడింది. రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ, ప్రైవేటు ట్రావెల్స్ సంస్థలు ప్రత్యేక బస్సులు నడుపుతుండడంతో వాహనాలు బారులు తీరాయి. దీనికి తోడు సరుకులు రవాణా చేసే వాహనాలు, ఆటోలు తదితర వాహనాలు రోడ్డుపైకి రావడంతో రద్దీ పెరిగింది. ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ రద్దీతో సమస్యలు ఏర్పడకుండా క్రమబద్ధీకరించారు. ఇదే రద్దీ దసరా పండగ వరకు కొనసాగే అవకాశముంది.

